TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

**మంచిమాట**

'వైఫల్యం' అంటే ఓడిపోవడం కాదు, ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం.

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 08 | ఆదివారం, ఫిబ్రవరి 08, 2026, | పేజీలు - 08 | వెల : 4/-

# భారత్ అమెరికాకు ఇది గుడ్ న్యూస్

## మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై మోదీ

**న్యూ ఢిల్లీ :** భారత్– అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఇది ఇరుదేశాలకు గుడ్‌న్యూస్ అని అన్నారు. ఈ ఒప్పందం భారత్–అమెరికా మధ్య, బలమైన భాగస్వామ్యం, పెరుగుతున్న విశ్వాసం, చైతన్యాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతానికి వ్యక్తిగతంగా కృషిచేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం భారతీయ రైతులు, పారిశ్రామికవేత్తలు, ఎంఎస్?ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. దీని వల్ల మేకిన్ ఇండియా సంకల్పాన్ని బలోపేతం చేస్తుందని వివరించారు. మహిళలు, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తుందన్నారు. ఇరు దేశాల మధ్య పెట్టుబడులు, సాంకేతికతల భాగస్వామ్యం పెరుగుతుందని ప్రధాని వెల్లడించారు. సరఫరా గొలుసుల్ని బలోపేతం చేసి ప్రపంచ వృద్ధికి దోహదం చేస్తుందని రాసుకొచ్చారు. వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతున్న ఈ తరుణంలో భవిష్యత్ ఆధారిత ప్రపంచ భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉన్నట్లు మోదీ పేర్కొన్నారు.మేకిన్ ఇండియాను మరింత బలోపేతంఈ ఒప్పందం



భారత్–అమెరికా మధ్య పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య భాగస్వామ్యాన్ని సాకారం చేస్తుందని విదేశాంగమంత్రి జైశంకర్ పోస్ట్‌చేశారు. మన ఎగుమతిదారులకు భారీ మార్కెట్ యాక్సెస్ కల్పించి అవకాశాలను సృష్టిస్తుందన్నారు. మేకిన్ ఇండియాను మరింత బలోపేతం చేసే కొత్త మార్గాలు తెరుచుకున్నాయని జైశంకర్ వివరించారు.

### గ్రూప్-1పై మళ్లీ సుప్రీంకోర్టుకు

## న్యాయపోరాటానికి నిరుద్యోగులు సిద్ధం

**హైదరాబాద్:** గ్రూప్–1 నియామకాలపై న్యాయ పోరాటానికి నిరుద్యోగులు సిద్ధమయ్యారు. మళ్లీ సుప్రీం కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారు. గ్రూప్–1పై హైకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. సింగిల్‌బెంచ్ తీర్పును సస్పెండ్ చేయడంతో ఇప్పటికే ఉద్యోగాలు పొందిన వారికి ఊరట లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుపై న్యాయ నిపుణులను సంప్రదించి వీలైనంత త్వరగా సుప్రీం కోర్టులో కేసు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు అన్ని స్థాయిల్లోనూ పోరాటంగ్రూప్–1పై అభ్యర్థులు, నిరుద్యోగ జేఏసీ నేతలు పోరాటం చేస్తున్నారు. ఇప్పటికే ఒకసారి జీవో–29పై సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఆ తర్వాత ఫైనల్‌కీపై ఉన్నత న్యాయస్థానం తలుపులు తట్టారు. ఫైనల్ కీలో అనేక తప్పులున్నాయని, తమ అభ్యంతరాలను టీజీపీఎస్సీ పట్టించు లేదని, తమకు న్యాయం చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణ

***– 1980లోనే ఓటరు జాబితాలోకి నా పేరు చేరలేదు***

**న్యూ ఢిల్లీ :** భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్లు ముందే, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చారనే అభియోగాన్ని సోనియా తరపు న్యాయవాదులు ఖండించారు. 1980లోనే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారనే ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని ఢిల్లీ సెషన్స్ కోర్టుకు వారు తెలిపారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు అడ్వకేట్, సెంట్రల్ ఢిల్లీ కోర్ట్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వికాస్ త్రిపాఠి సోనియాగాంధీపై ఈ ఆరోపణ చేశారు. ఈ మేరకు అభియోగంతో తొలుత 2025 సెప్టెంబరు 11న ఆయన ఢిల్లీలోని మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ ఫిర్యాదు పిటిషన్ వేశారు. అయితే కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది.దీంతో ఆయన ఇదే అంశంపై ఢిల్లీలోని సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. తాజాగా శనివారం రోజు ఢిల్లీ సెషన్స్ కోర్టు దీనిపై వాదనలు ఆలకించింది. ఈ సందర్భంగా సోనియాగాంధీ తరఫున అడ్వకేట్లు తరణ్నుమ్ చీమా, కన్షికా సింగ్, ఆకాశ్ సింగ్‌లు కోర్టుకు అఫిడవిట్‌ను సమర్పించారు. సోనియా భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్లు ముందే (1980లోనే), ఓటర్ల జాబితాలో ఆమె పేరును చేర్చారనే ఆరోపణ కేవలం రాజకీయ దురుద్దేశంతో చేసిందేనని వారు స్పష్టం చేశారు. అదొక నిరాధారమైన, పనికిమాలిన, చట్టాన్ని దుర్వినియోగం చేసే అభియోగమని సోనియా తరపు న్యాయవాదులు కోర్టుకు చెప్పారు. 1968లో రాజీవ్ గాంధీతో సోనియాగాంధీకి పెళ్లి జరిగింది. 1983 ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం లభించింది.



# మోదీని చూసి ఓటేస్తే గల్లీ బీజేపీ నేతలు

## పనిచేయకపోతే ఆయన్ను అడగలేం కదా?

- గులాబీ బాస్ కేసీఆర్ రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- వికారాబాద్‌లో సీఎం పర్యటన
- గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేమని వెల్లడి

**హైదరాబాద్ :** ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? రేవంత్ రెడ్డి నిలదీశారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రాణహిత–చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.38 వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని అన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని, కేసీఆర్ మనోడు కాదని పరాయి వాడని పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారని, ఏపీ మాజీ మంత్రి రోజా పెట్టిన చేపలు పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారని ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తాని, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యిందని, కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి ప్రజాధనం వృథా చేశారని, గోదావరి జలాల ముసుగులో వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని విమర్శించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవేళ్లను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.మోదీని చూసి ఓటేస్తే : అప్పులున్నా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నామని, రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు చేశారు. మోదీని చూసి ఓటేస్తే, గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేము కదా అని ప్రశ్నించారు.ఆ 2 పార్టీల మధ్య చీకటి ఒప్పందం : బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారని, కాంగ్రెస్‌తో పోరాడటం మా వల్ల కాదని, బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయిందని, కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే




బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నిం చలేదని, ప్రధాని మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని, పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలని ఎద్దేవా బీఆర్ఎస్ నేతలు అడగకుండానే ఓటేసేవారని అన్నారు. సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు.

# బస్తర్‌లో భయం పోయింది


**- ప్రభుత్వ చర్యల వల్ల మావోయిస్టులు లొంగిపోతున్నారు: ముర్ము**

**ఛత్తీస్‌గఢ్ :** నక్సలిజం వల్ల యువత, గిరిజనులు, దళితులు భారీగా నష్టపోయారని అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాత్మక చర్యల వల్ల బస్తర్‌లో భయం, అపనమ్మకం తొలగిపోయాయని తెలిపారు. అలాగే పెద్ద సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోయారని పేర్కొన్నారు. అందరిలా సాధారణమైన జీవితం గడిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. శనివారం ఛత్తీస్‌గఢ్ లోని జగదల్‌పుర్‌లో మూడు రోజుల బస్తర్ 'పండుమ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఈ మేరకు మట్లాడారు."బస్తర్ సహజ సౌందర్యం, సాంస్కృతిక సంపద ఎల్లప్పుడూ ప్రజలను ఆకర్షించాయి. కానీ దురదృష్టవశాత్తు నక్సలిజం అనే ముప్పు కారణంగా ఈ ప్రాంతం ఎన్నో సంవత్సరాలుగా నష్టపోయింది. అత్యధికంగా యువత, గిరిజనులు, దళితులే నష్టపోయారు. మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాత్మక చర్యల వల్ల భయం, అనుమానాల వాతావరణం ముగిసింది. మావోయిస్టులతో సంబంధం ఉన్న చాలా మంది ఇప్పుడు హింసను విడిచిపెడుతున్నారు. నేడు, బస్తర్‌లో అభివృద్ధి జరుగుతోంది. సంవత్స రాలుగా మూసివేసిన పాఠశాలలు తిరిగి తెరుస్తున్నారు. దీంతో పిల్లలు చదువుకుంటు న్నారు. అలాగే రోడ్లు నిర్మిస్తున్నారు. ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. హింసను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చిన వారిని నేను స్వాగతిస్తున్నా" అని ద్రౌపదీ ముర్ము తెలిపారు.గతంలో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిజాన్ని స్వీకరించిన వారు ఇప్పుడు ఆయుధాలను వదులుకుని జనజీవన స్రవంతిలోకి తిరిగి వస్తున్నారని ద్రౌపద ముర్ము తెలిపారు. వారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తోందని అన్నారు. అలాగే లొంగిపోయిన నక్సలైట్లకు వివిధ రకాల శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు.



# కేంద్రంపై పిచ్చి ప్రేలాపనలు మానుకో

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు.పిచ్చి ప్రేలాపనలు చేయొద్దు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ప్రచారానికి పవన్ కల్యాణ్. పధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.



# కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మోసాలను ఎండగట్టారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ ఏం అన్యాయం చేశాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు పోచారం ఎగిరెగిరి పడ్డాడని విమర్శించారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగురాలని అనుకుంటున్నారని అన్నారు. పోచారం లాంటి దొంగలకు సద్దులు కట్టిందిచాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు.



# హుస్నాబాద్ అభివృద్ధే లక్ష్యం



**సిద్దిపేట, ఫిబ్రవరి 7:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.. 3, 4, 15, 16 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారాయన. ప్రచారంలో మంత్రి మాట్లాడుతూ.. తనను ఒకసారి ఎంపీగా ఎన్నుకుని పంపితే.. తెలంగాణ కోసం గొడవపడి ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన వ్యక్తిగా ముఖ్యమంత్రి ప్రశంసిస్తున్నారని చెప్పారు. ఈ ఊరు ముఖం తెలి యని వ్యక్తి కూడా ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'నేను శాసనసభ్యుడిని.. నన్ను రారా, పోరా అంటున్నారు.. బిడ్డా! పొలిమేర కూడా దాటనివ్వను' అని పొన్నం హెచ్చరిం చారు.హుస్నాబాద్ అభివృద్ధిపై చర్చకు రావాలని ప్రత్యర్థులకు సవాల్ విసిరారు మంత్రి పొన్నం. సిద్దిపేట, వరంగల్‌ను మించి హుస్నాబాద్‌ను అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. పదేళ్ల క్రితం తమ హయాంలోనే శాతవాహన యూనివర్సిటీ వచ్చిందని.. మళ్లీ పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇంజినీరింగ్, లా కాలేజీలు వచ్చాయని పేర్కొన్నారు. హుస్నాబాద్‌కు కరీంనగర్‌తో తల్లి పేగు సంబంధం ఉందని, దానిని బలవంతంగా సిద్దిపేటలో కలిపారని విమర్శించారు.ఆనాడు సీఎం.. పీసీసీ హోదాలో హుస్నాబాద్‌ను మళ్లీ కరీంనగర్‌లో కలుపుతామని చెప్పారని, ఆ బాధ్యత తనదేనని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారని, కుర్చీలు వేసుకుని ఆ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. ఏడాది క్రితం హుస్నాబాద్‌కు వచ్చినవారు ఇప్పుడు చూస్తే 'ఇది మా హుస్నాబాదేనా' అనేలా మార్పు తెచ్చామని మంత్రి చెప్పారు. హుస్నాబాద్ అభివృద్ధి కావాలనుకునే వారు.. కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ప్రభాకర్ కోరారు.

# ఘనంగా కుంజ కృష్ణకుమారి స్మారక క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం

**- క్రీడలు ఐక్యతను చాటిచెప్పుతాయి.**

**నమస్తే భారత్/ మణుగూరు**
క్రీడాకారులు శారీరధారూడ్యం, మానసికల్లాసం యువత పెంపొందించుకోవాలని మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్, ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ సునీల్ అన్నారు. క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. సిఐటియు సీనియర్ నాయకులు నెల్లూరి మణుగూరు: పగిడేరు మాజీ సర్పంచ్, ఎంపిటిసి అమరజీవి కుంజా కృష్ణకుమారి స్మారక క్రికెట్ టోర్నమెంట్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం గొల్ల కొత్తూరు క్రికెట్ క్రీడా మైదానంలో పగిడేరు సర్పంచ్ కుంజా శ్రావణ్ కుమార్ రాజా ఆధ్వర్యంలో అమరజీవి కుంజా కృష్ణకుమారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించుచున్నారు ముందుగా తాసిల్దార్ అద్దంకి నరేష్ టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు మణుగూరు ఏరియా 100 పడకల ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీల్ బ్యాటింగ్ తో స్మారక క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభించారు ముఖ్య అతిథి తాసిల్దార్ అద్దంకి నరేష్ మాట్లాడుతూ... క్రీడలు యువతీ యువకులలో సమైక్య స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు గ్రామీణ ప్రాంతాలలో యువకులలో ఐక్యతను చాటిచెబుతాయని అన్నారు నేటి యువకులు క్రీడా మైదానాలలో లేదా గ్రంథాలయాలలో ఎక్కువ సమయం గడపాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏరియా సూపర్డెంట్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ యువతీ యువకులు క్రీడల ద్వారా శరీర దారుఢ్యం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించు కోవాలన్నారు. నేటి యువత సెల్ ఫోన్, సోషల్





మీడియాకు మత్తుపదార్థాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. చిన్న వయసులోనే ప్రాణాంతక వ్యాధులతో యువత మృత్యువాత పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నేటి యువతీ యువకులు ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలను తప్పనిసరిగా ఆడాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఈ ప్రాంత మల్లు స్వరాజ్యం గా పేరుగాంచిన అమరజీవి కృష్ణకుమారి ఆశయాలను, ఆదర్శాలను నేటి యువకులు కొనసాగించాలన్నారు రెండు రోజులు జరిగే పోటీలలో 10 టీంలతో సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని అన్నారు. క్రీడా స్ఫూర్తితో అమరజీవి కుంజా కృష్ణకుమారి స్మారక క్రికెట్ టోర్నమెంట్స్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ గువ్వ రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు మండల కన్వీనర్ కొడిశాల రాములు, కుంజా రాజు టోర్నమెంట్స్ ఆర్గనైజర్ బేతమల్ల సుందర్, ముల్క వేణు, రెంటాల నరసయ్య, కుంజా నరసింహారావు, కుంజ వరదయ్య, సమితి సింగారం 12వ వార్డు మెంబర్ వేర్పుల నరేష్ గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాల నందు ప్రత్యేక ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశం




**నమస్తే భారత్ / ఉట్నూర్ మండలం**పాఠశాలలో చదువుతున్న బాల బాలికలు కనీస సామర్థ్యాలు తెలుగులో ఆంగ్లంలో గణితంలో సాధించారని అందుకుగాను తల్లిదండ్రులు తమ వంతు సహాయ సహకారం అందించాలని పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేయాలని మరియు బాల బాలికల తల్లిదండ్రులు ముఖ్యంగా రెండవ మూడవ తరగతి పిల్లలపై ప్రత్యేక దృష్టి ఎఫ్ ఎల్ ఎస్ సామర్థ్యాలు చేరుకునేటట్లు తగిన ప్రణాళిక ఏర్పాటు చేయాలని చర్చించుకోవడం జరిగినది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ నాయక్,రామ రాజు,గ్రామ సర్పంచ్ ఆర్.నర్సిములు మరియు బాలబాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తీరు మారని వైనం కథనానికి స్పందించిన అధికారులు

**- విద్యార్థులకు సరఫరా చేస్తున్న పాత బియ్యం..**
**- స్థానంలో నాణ్యమైన బియ్యం మార్పిడి.**
**- విద్యార్థి సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు.**







**నమస్తే భారత్ షాద్ నగర్ ఫిబ్రవరి 07:**షాద్‌నగర్ ప్రభుత్వ బాలుర గిరిజన సంక్షేమ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారుతున్నాయని ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది.హాస్టల్‌లో విద్యార్థులకు సరఫరా చేస్తున్న పాత బియ్యాన్ని అధికారులు వెంటనే మార్పిడి చేశారు.ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్,దాసరి బుచలయ్య , సిబ్బంది గోపాల్, చాంది తదితరులు విద్యార్థులతో కలిసి పరిశీలించారు. ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, ఇకపై ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ ఘటనపై హాస్టల్ విద్యార్థులు మాట్లాడుతూ... ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ జోక్యంతో తమకు న్యాయం జరిగిందని తెలిపారు.సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన విద్యార్థి సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని,హాస్టల్ నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. సమస్య ఎక్కడ ఉన్నా వెంటనే స్పందించే నేతగా ఆకాష్ నాయక్ ఉన్నారని,విద్యార్థుల హక్కుల కోసం ఆయన మరింత బలంగా పోరాడాలని ఈ సందర్భంగా సూచించారు.

# గోదావరి నది హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం**ఆదివారం ఫిబ్రవరి 08 వ తేదీన దివ్య క్షేత్రం భద్రాద్రి గోదావరి స్నాన ఘట్టాల వద్ద గోదావరి నది హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య క్షేత్రంలో నదిహారతి కార్యక్రమము సాయంత్రం 5:30 నిమిషాల నుండి 6:30 గంటల వరకు జరుగుతున్నందున భద్రాచలంలోని భక్తులే కాక జిల్లా వాసులు, ఆసక్తి ఉన్నవారు అందరూ నదిహారతి కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**- ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి**



**నమస్తే భారత్/ భద్రాద్రి కొత్తగూడెం**సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి కొండంత అండ

**నమస్తే భారత్:టేకులపల్లి: ఫిబ్రవరి 7**
ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు,నిబద్ధత గల కార్యకర్త బల్లెం బిక్షం కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి,ఆర్థికంగా ఆదుకున్నారు.బిక్షం దశదిన కర్మల సందర్భంగా శనివారం నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ సర్పంచులు మరియు పార్టీ ముఖ్య నాయకులు ఆయన నివాసానికి చేరుకొని నివాళు లర్పించారు.ఆర్థిక సహాయం అందజేత:బిక్షం మృతితో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆయన కుటుంబానికి భరోసా కల్పిస్తూ నూతన సర్పంచుల ఆధ్వర్యంలో మొత్తం రూ.28,000/- నగదును అందజేశారు.బిఆర్ఎస్ నూతన సర్పంచుల తరపున రూ.10,000,స్థానిక సులానగర్ సర్పంచ్ లక్ష్మా నాయక్ వ్యక్తిగత సహాయం రూ.10,000,సులానగర్ యూత్ నాయకుడు కేలోత్



కుమార్ తరపున రూ.8,000 నగదుతో పాటుగా మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్ బిక్షం కుటుంబానికి రెండు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటామని,బిక్షం మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన కుటుంబానికి భవిష్యత్తులోనూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్, సులానగర్ సర్పంచ్ లక్ష్మా నాయక్,బద్దుతండా సర్పంచ్ బానోతు నరేష్,సుక్కలబోడు సర్పంచ్ రామ,గోల్యాతాండ సర్పంచ్ నాకా నాయక్,మాజీ ఎంపీటీసీ భూక్య బాలకృష్ణ, కుమార్,జాన్,ప్రసాద్ మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జి. ఓ నెం 3ని పునరుద్ధరించాలి, ఏజెన్సీ డి ఎస్ సి ప్రకటించాలి

**- జిల్లా అధ్యక్షులుగొంది లక్ష్మణమూర్తి**

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
ఏజెన్సీ స్పెషల్ డి ఎస్ సిని ప్రకటించాలని దానికి అడ్డుగా ఉన్న జి ఓ నెం3 ని రివైవ్ చేయాలనీ జిల్లా అధ్యక్షులు గొంది లక్ష్మణమూర్తి అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో టీచర్ల ఆబ్సెంటిజం తగ్గించి ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి గిరిజన విద్యా స్థాయిని పెంచడమే పరమావధిగా ఏర్పడిన జి ఓ నెం. 3 ని రద్దు చేసి బిజెపి ప్రభుత్వం ఆదివాసీ యువత అభివృద్ధికి అడ్డుకట్ట వేసిందని ఆదివాసీ నిరుద్యోగులకు ఇదొక శాపమని అన్నారు. అలాగే బి ఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా జి ఓ నెం3 ని రివైవ్ చేసేలా ప్రయత్నించలేదని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు 2012 తరువాత ఏజెన్సీ డి ఎస్ సి అనే మాటనే ప్రభుత్వాలు మరివడం ఆదివాసీ గిరిజనుల పట్ల కపట ప్రేమకు నిదర్శనం అని అన్నారు. ఐటీడీఏలు కూడా స్వతంత్రం పని విధానాన్ని మరిచి ప్రజా ప్రతినిధుల అడుగుజాడల్లో నడవడం అవివేకమని



ఇదే ఆదివాసీ యువత ఎదుగుదలకు ఆటంకమని ఆయన అన్నారు. ఇకనైనా ఐటీడీఏ పాలక మండలి ఏజెన్సీ డి ఎస్ సి పట్ల చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ రంగంలోనైనా ఆదివాసులకు ఇతరులకు వ్యత్యాసంలో చాలా తేడా ఉంటుందని ఆ వ్యత్యాసాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరువకూడదని అన్నారు. ఏ కారణంతో జి ఓ నెం3 రద్దు చేశారో అది అసంబద్ధమైనదని జి ఓ నెం3 ని తిరిగి పొందడానికి ఆదివాసిలు పూర్తిగా అర్హులని ఈ అంశాన్ని పాలకులు మరవడం సిగ్గుచేటని అన్నారు. ప్రస్తుత మంత్రిగా ఉన్న ములుగు ఎమ్మెల్యే సీతక్క దీనిపై దృష్టి కేంద్రకరించి జి ఓ నెం3 రివైవ్ చేయించడం కోసం ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా కేద్రంపై ఒత్తిడి చేసేలా కృషి చేయాలనీ ఈ సందర్భంగా ఆయన కోరారు. ఏజెన్సీ డి ఎస్ సి ప్రకటన వెలువడకుంటే వేలాది మంది నిరుద్యోగుల నినాదాలతో ఐణాూ లు దద్దరిల్లుతాయని ఏటూరునాగరం, భద్రాచలం, ఊట్నూర్ ఐటీడీఏల ముందు చీఎ=–ఔడజూజ జిల్లా అధ్యక్షులు గొంది లక్ష్మణమూర్తి హెచ్చరించారు.

# లేబర్ కోడుల రద్దు, నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణకై ఫిబ్రవరి 12న సమ్మెలో పాల్గొనండి




**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:**
కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని 1996 నిర్మాణరంగ కార్మికుల చట్టాన్ని యధావిధిగా అమలు చేస్తూ సంక్షేమ బోర్డులను రక్షించడం కోసం ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో నిర్మాణరంగ కార్మికులందరూ పాల్గొనాలని సిఐటియు బిల్డింగ్ అండ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె బ్రహ్మాచారి కార్మికులకు విజ్ఞప్తి చేశారు. భద్రాచలం సిఐటియు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు అప్పారి రాము అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు 1996 నిర్మాణరంగ కార్మికుల చట్టాన్ని లేబర్ కోడుల్లో భాగంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని దీని ఫలితంగా రాష్ట్రస్థాయిలో ఏర్పడిన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డుల యొక్క ఉనికి ప్రమాదంలో పడిందని సిఐటియు పేర్కొన్నది కార్మిక హక్కులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిలో భాగమే నాలుగు లేబర్ కోళ్లు తెచ్చారని సిఐటియు పేర్కొన్నది దేశంలో అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న అతిపెద్ద అసంఘటిత రంగంగా నిర్

# నను గెలిపేస్తే నాలుగోవాడు అభివృద్ధి చేసి చూపిసా

**బిఆర్ఎస్ పార్టీ నాలుగవ వార్డు అభ్యర్థి బెల్లం సురేష్**

**నమస్తే భారత్:-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ.04వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీ బల్లెం సురేష్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన.డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మరియు మరిపెడ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఏనుగుల రాకేష్ రెడ్డి వారి వెంట పట్టణ అధ్యక్షులు ఉప్పుల నాగేశ్వర రావు ,ఇంచార్జిలు నాతి కృష్ణ , నాగన్న ,వెంకటేశ్వర్లు,మాచర్ల బద్రయ్య,స్టాలిన్, సంతోష్,చరణ్,సాయిరాం, కళ్యాణ్ ,సాయి,సురేష్,మహిళలుయువకులు తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి
Volume : 1
Issue No : 1
ఆదివారం,
ఫిబ్రవరి 08, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ఇల్లందులో ద్విచక్ర వాహనం చోరీ!



**నమస్తే భారత్:ఇల్లందు,ఫిబ్రవరి 7**
ఇల్లందు మండల పరిధిలోని జనరల్ వాగు మరియు పొలంపల్లి మధ్య గల సమ్మక్క సారక్క దేవాలయం సమీపంలో ఒక ద్విచక్ర వాహనం అపహరణకు గురైంది.సింగారం గ్రామానికి చెందిన గూగులోత్ లక్ష్మణ్ అనే రైతు,తన పొలం పనుల నిమిత్తం సమ్మక్క సారక్క దేవాలయం వద్ద తన బైక్‌ను పార్క్ చేశారు.తిరిగి వచ్చి చూసేసరికి గుర్తుతెలియని వ్యక్తులు ఆ వాహనాన్ని దొంగిలించారు.వాహనం వివరాలు:మోడల్:హెచ్‌ఎఫ్ డీలక్స్ రంగు సిల్వర్ గ్రీన్ టిస్ 26ఈ5962 పై నంబర్ గల వాహనం ఎవరికైనా కనిపిస్తే లేదా దీనికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే ఈ క్రింది నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా బాధితుడు కోరుతున్నారు.సంప్రదించాల్సిన నంబర్ **9652141535**

# కొత్తగూడెం డివిజన్ కు చెందిన జామయిల్ తోటల హార్వేస్టశీగ్ పనులకు సంబంధించి.

**- కొత్తగూడెం డివిజన్ కు చెందిన జామయిల్ తోటల హార్వేస్టశీగ్ పనులక ు సంబంధించి.**
**- లంచం రు 28,80,000/- డిమాండ్**
**- చేసిన కేసులో అవినీతి నిరోధక శాఖ (కొత్తగూడెం డివిజన్ కు చెందిన జామయిల్ తోటల హార్వేస్టశీగ్ పనులకు సంబంధించి.**



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:** ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కొత్తగూడెం డివిజన్ కు చెందిన జామయిల్ తోటల హార్వేస్టశీగ్ పనులకు సంబంధించి లంచం డిమాండ్ చేసిన కేసులో అవినీతి నిరోధక శాఖ (ఏ సి బి) అధికారులు కీలక అరెస్ట్ చేశారు. ఫిర్యాదుదారునికి లభించిన టెండర్ సంబంధించి యూనిట్ నెంబర్ 8 నుండి 15 వరకు మొత్తం 32,000 టన్నులు యూకలిప్టస్ చెట్లు నరికివేత పనులకు గాను ఒక్కొక్క టన్నుకు రు 90,000/- చొప్పున మొత్తం రు 28,80,000/- లంచంగా డిమాండ్ చేసినట్లు ఆరోపణలు నమోదు అయ్యాయి. అందులో భాగంగా పెనుగడప గ్రామం శివారులోని తొమ్మిదవ యూనిట్ సంబందించిన 3,900టన్నుల యూకలిప్టస్ చెట్లు నరికివేత పనులు భవిష్యత్తు బిల్లు ఆమోదం కోసం టన

# జీసెస్ గిరి బజార్ కాలి స్థలం అక్రమనకు గురి... పిఓ ఆదేశాల మేరకు సర్వే నిర్వహణ: డి ఎం జి సి సమ్మయ్య





**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం**భద్రాచలం పట్టణంలో త్వరలో ప్రారంభించబోయే గిరి మాల్ట్ కొరకు జిసిసి గిరి బజార్ పరిధిలోని ఉన్న ఖాళీ స్థలం ఆక్రమణకు గురి అవ్వడంతో ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులతో సర్వే చేయించడం జరిగిందని డిఎంజిసిసి సమ్మయ్య అన్నారు. శనివారం నాడు గిరి బజార్ పక్కన గల 121/15 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అవ్వడంతో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాలు మరియు భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు సూచనల మేరకు రెవెన్యూ కు సంబంధించిన సర్వేయర్లతో జిసిసి అధికారుల సమక్షంలో సర్వే చేయించడం జరిగిందని ఆయన అన్నారు. రెవెన్యూ శాఖ సర్వేయర్లు పూర్తిస్థాయిలో సర్వే చేసి సోమవారం నాటికి దానికి సంబంధించిన రిపోర్టు ఐటిడిఏ అధికారులకు అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేంద్రప్రసాద్, సర్వేయర్ సంజీవరావు, వీఆర్వో భాను ప్రకాష్, జిసిసి మేనేజర్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడులపై కేంద్ర కార్మిక శాఖ అబద్ధపు ప్రచారాలను ప్రతిఘటించండి....కార్మికులకు సిఐటియు పిలుపు

**నమస్తే భారత్/ మణుగూరు**
కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు సిద్ధమవుతున్న నేపథ్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు కేంద్ర కార్మిక శాఖ సింగరేణి పారిశ్రామిక ప్రాంతాలలో సమావేశాలు నిర్వహిస్తూ అబద్దాలను ప్రచారం చేస్తున్నారని కేంద్ర కార్మిక శాఖ నిర్వహించే లేబర్ కోడుల అనుకూల సమావేశాలను కార్మికులు బహిష్కరించాలని, ఆ సమావేశాల నిర్వహణకు వచ్చే కార్మిక శాఖ అధికారులను కార్మికచట్టాల అమలుపైన , కార్మిక సమస్యల పరిష్కారం పైన నిలదీయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి పిలుపునిచ్చారు. ఆరో తేదీన మణుగూరులో రెండు ప్రాంతాల్లో కేంద్ర కార్మిక శాఖ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా వచ్చి లేబర్ కోడులకు అనుకూలంగా ప్రచారం నిర్వహించడం ప్రారంభించారని ఇది గమనించిన కార్మికులు ,కార్మిక సంఘాల నాయకులు సమస్యలపై నిలదీయడంతోటి అధికారులు వెనుతిరిగారని సిఐటియు పేర్కొన్నది. అందరికీ కనీస వేతనాలు వస్తాయని ఊదరగొడుతున్నటువంటి కార్మిక శాఖ అధికారులు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు చట్టప్రకారం రావాల్సిన కోలిండియా హై పవర్ కమిటీ వేతనాలను ఎందుకు అమలు చేయించడం లేదో ముందు సమాధానం చెప్పాలని నిలదీశారు. సంవత్సరం పని చేసిన వారికి కూడా గ్రాట్యూటీ ఇస్తామని పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తున్నారని సింగరేణి పరిశ్రమలోనే ఐదు సంవత్సరాల నుండి 30 సంవత్సరాల సర్వీసు చేసి రిటైర్డ్ అయిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ముందు గ్రాట్యూటి చట్టం ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పించాలని సిఐటియు నేతలు కేంద్ర కార్మిక శాఖ అధికారిని కార్మికుల సమక్షంలోనే నిలదీశారు. దీనికి సమాధానం చెప్పలేని కార్మిక శాఖ అధికారులు ప్రభుత్వ మెప్పుకోసం కార్మికుల్ని



తప్పుదారి పట్టిస్తున్నారని సిఐటియు నేతలు విమర్శించారు. గత పది సంవత్సరాలుగా కనీస వేతనాల సవరించినటువంటి కేంద్ర ప్రభుత్వం కేవలం 178 రూపాయలు రోజుకు కనీస వేతనం ఉంటే సరిపోతుందని లేబర్ కోడల లోచెప్పిన మాట వాస్తవం కాదాఅని కార్మిక శాఖ అధికారులను సిఐటియు నిలదీసింది .కార్మిక హక్కులను ఏకపక్షంగా రద్దుచేసి యాజమాన్యానికి ప్రభుత్వానికి కార్మికులను బానిసలుగా మార్చడం కోసమే లేబర్ కోడ్ లు తీసుకొచ్చారని వీటినిరద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని సిఐటియు పేర్కొన్నది. సింగరేణి పారిశ్రామిక ప్రాంతం తో పాటు జిల్లాలో ఎక్కడ కార్మిక శాఖ అధికారులు లేబర్ కోడులకు అనుకూలంగా ప్రచారం నిర్వహించిన వాటిని అడ్డుకోవాలని సమస్యలపై అధికారులు నిలదీయాలని కార్మికులకు సిఐటియు విజ్ఞప్తి చేసింది మణుగూరు కేంద్రంగా సమ్మె జయప్రదం కోసం కరపత్రాలు బుక్లెట్లు పంపిణీ చేస్తూ అడ్డా మీటింగ్ లు ఫిట్ మీటింగ్ లు నిర్వహిస్తూ కార్మికుల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిఐటియు నాయకులు గద్దల శ్రీనివాస్, కొడిశాల రాములు, సత్రపల్లి సాంబశివరావు, వెంకటరత్నం, విల్సన్, మాచార లక్ష్మణరావు, సాయి కృష్ణ, సుమన్, భీమయ్య, హిమంబి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సాంబార్ రాజశేఖర్ నియామకం.

**- నియామక ఉత్తర్వులు అందచేసిన టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి.**

**నమస్తే భారత్/ మణుగూరు**
మణుగూరు సింగరేణి ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 నందు ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న సాంబార్ రాజ శేఖర్ మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ సెంట్రల్ కమిటి ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నియమితులయ్యారు. నియామక ఉత్తర్వుల పత్రాన్ని శనివారం నాడు టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి చేతుల మీదుగా ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు సమక్షంలో ఆయనకు అందచేశారు. సంస్థ ప్రగతి, కార్మిక సంక్షేమం, హక్కుల సాధన వాటి పరిరక్షణ నే ధ్యేయంగా కార్మిక వారి కుటుంబ సభ్యులకు నిస్వార్థమైన సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆయనతెలియచేశారు. మణుగూరు ఏరియా లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ను మరింత బలమైన శక్తిగా ఎదగడానికి కష్టించి పని చేయాలని కార్మిక సమస్యల పరిష్కారం కోసం సమర్థవంతంగా పని చేయాలని రాష్ట్రంలో కేసీఆర్ పాలన తిరిగి రావడానికి కృషి చేయాలని ఈ



సందర్భంగా తెలియచేస్తూ శుభాకాంక్షలు అందించారు. సింగరేణి లో బలమైన శక్తిగా ఎదుగుతున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కు మణుగూరు ఏరియా నుంచి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవి లభించడం కార్మిక సేవే దైవంగా భావించే మణుగూరు ఏరియా వైస్ ప్రసిడెంట్ నాగెల్లి అన్న నాయకత్వంలో కలసి పని చేసే అవకాశం లభించడం నా అదృష్టమని సాంబార్ రాజశేఖర్ తెలిపారు..నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పగించిన టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ కు, మంచిర్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు ప్రభుత్వ విప్, మాజీ ఎంపీ, బాల్క సుమన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ కాంతరావు కు, టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణకు, జనరల్ సెక్రటరీ. కె. సురేందర్ రెడ్డి కు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి కి, సీనియర్ వైస్ ప్రసిడెంట్ నూనె కొమరయ్య కు మరియు మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు కు ఆయన హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, పి కె నాగరాజు, నిఖిల్, అశోక్, మహేంద్ర పాల్గొన్నారు

# విధ్వంశ పాలనకు చిరునామా జగన్.. విజనరీకి చిరునామా చంద్రబాబు: రాష్ట్ర మంత్రి నిమ్మల

**- కేంద్రం జలజీవన్ పథకం నిధులు వినియోగించుకోలేని అసమర్థుడు జగన్**
**- ఇంటింటికి సురక్షిత తాగునీరు అందించడమే కూటమి లక్ష్యం**
**- పాలకొల్లు నియోజకవర్గంలో రూ. 100.23 కోట్ల నిధులు మంజూరు**
**- ఇంటింటికి కలుషితం లేని గోదావరి జలాలను అందించేందుకు పథకానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు**
**- వేడంగిలో రూ. 62. 35 కోట్లతో మంచినీటి పథకం పనులు**

**పోడూరు, (ఆంధ్రప్రభ), జనవరి- 07 :** విధ్వంసానికి చిరునామా జగన్ అయితే.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, ఐదేళ్ల జగన్ పాలనలో అభివృద్ధి 20 ఏళ్లకు వెనక్కి వెళ్లిందని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పోడూరు మండలం వేడంగి గ్రామంలో విజ్జేశ్వరం నుంచి నేరుగా కలుషితం లేని గోదావరి నీటిని పాలకొల్లు నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాలకు 62.35 కోట్లతో ఇంటింటికి సురక్షిత తాగునీటి పథకం పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేయడం జరిగింది. నియోజకవర్గం లో డిస్ట్రిబ్యూషన్ పనులకు 37.88 కోట్లు కలిపి మొత్తం గా 100. 23 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ముందుగా మంత్రి రామానాయుడు కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కలుషితం లేని గోదావరి జలాలను ఇంటింటికి అందించాలనే అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుతో మంచినీటి పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు.పాలకొల్లు నియోజకవర్గంలో అమరజీవి జలధార పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. పాలకొల్లు నియోజకవర్గం లో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ నేరుగా సురక్షిత తాగునీరందించేలా, వేడంగి గ్రామంలో పనులకు శ్రీకారం చుట్టామన్నారు.ప్రజలందరూ ఆరోగ్యవంతంగా, సుఖ సంతోషాలతో ఉండాలన్నదే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆశయమన్నారు.జగన్ ఐదేళ్ల పాలనలో జలజీవన్ పథకం కింద, కేంద్రం నుండి వచ్చిన నిధులను కూడా సరిగ్గా, ఖర్చుపెట్టకపోగా, రాష్ట్ర వాటాను కూడా ఇవ్వలేకపోయారన్నారు.



కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే గోదావరి డెల్టా తాగునీటి అవసరాలను గుర్తించి, ముగిసిన జలజీవన్ పథకం గడువు 2027 వరకు పొడిగించినందుకు ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని 20 ఏళ్ళు వెనక్కి తీసుకువెళ్లాడని,అధికారం దక్కలేదనే పగతో రగిలిపోతూ రప్పా, రప్పా సంస్కృతితో వైసిపి నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.జగన్ కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చు రేపి గొడవలు పెట్టాలని చూస్తున్నాడని,జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే తమ పిల్లలకు భవిష్యత్తు ఉండదని, ప్రజలు భయ భయపడిపోతున్నార న్నారు.అభివృద్ధి సంక్షేమం ప్రధాన అజెండాగా పనిచేస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి పద్మశారద, బిజెపి పాలకులు నియోజకవర్గ ఇన్చార్జ్ యర్రంశెట్టి పద్మారావు, బిజెపి రాష్ట్ర నాయకులు ఉన్నమట్ల కబర్ది, టిడిపి మండల అధ్యక్షుడు ఆర్. రమేష్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు, ఎంపీపీ సుమంగళి, వేడంగి సొసైటీ అధ్యక్షుడు మేడిశెట్టి బుజ్జి, టిడిపి గ్రామ అధ్యక్షుడు బాలం పురుషోత్తం ప్రధాన కార్యదర్శి కొట్టి రాము, వేడంగి ఎంపీటీసీ సభ్యులు ఎర్రంశెట్టి నరసింహారావు, దూసనపూడి దొరబాబు, జనసేన నాయకులు కె. హరి, పెనుమదం సొసైటీ కడలి ఆంజనేయులు, మట్టపర్రు సర్పంచి దొమ్మేటి శ్రీను, కేత హరి హరికృష్ణ మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకటరావు, జనసేన నాయకులు వినుకొండ రంగారావు, బిజెపి మండల అధ్యక్షుడు రమేష్ శెట్టి, నాయకులు బొలిశెట్టి మంగయ్య నాయుడు, ఎంపీడీవో బి. శ్రీలక్ష్మి మంగా కుమారి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ ధనంధన్, ఏఈ బుజేశ్వరరావు, వేడంగి బూత్ కన్వీనర్లు ఎర్రం శెట్టి చంద్రశేఖర్ మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 1
ఆదివారం,
ఫిబ్రవరి 08, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# నాంపల్లి అగ్నిప్రమాదం డీసీపీ స్పందన

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కీలక పత్రాలు మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. అయితే ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి.. హైదరాబాద్ పోలీస్ సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లిమీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని ఆమె తెలిపారు.ఈ ల్యాబ్ నుంచే నేరపరిశోధన.ఉదయం 10:00 గంటలకు అగ్ని ప్రమాదంపై సమాచారం అందిందని డీసీపీ శిల్పవల్లి వివరించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్స్, ఎవిడెన్స్‌కు సంబంధించి ఈ ల్యాబ్ నుంచే ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. మంటల్లో కీలక ఫైల్స్ కాలిపోయిన విషయంపై ఇంకా స్పష్టత లేదన్నారు. మొదటి అంతస్తులో కంప్యూటర్స్ ఉంటాయని ఆమె వెల్లడించారు.మంటలను పూర్తిగా అదుపు చేశాం..5 ఫైర్ ఇంజిన్‌ల సాయంతో మంటలను పూర్తిగా అదుపు చేశామని డీసీపీ తెలిపారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న



ఆఫీస్ బాయ్ మంటలను గమనించి సమాచారం అందించారని వివరించారు. ఆఫీస్ బాయ్ గమనించి వెంటనే మంటలార్పే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ క్రమంలో అతను అస్వస్థతకు లోనయ్యారని.. వెంటనే 108లో ఆస్పత్రికి తరలించామని డీసీపీ తెలిపారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు నలుగురు ఉద్యోగులు లోపలే ఉన్నారన్నారు. మంటలు గమనించి వారు సురక్షితంగా బయటపడ్డారని ఆమె చెప్పారు.విలువైన హార్డ్ డిస్కులు అగ్నికి ఆహుతి: డీఎఫ్ఓ శ్రీ దాస్తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో మంటలు అదుపులోకి వచ్చాయని డీఎఫ్ఓ శ్రీ దాస్ తెలిపారు. మొదటి అంతస్తులోని వివిధ కేసులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ విభాగంలో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. చాలా విలువైన హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్స్ అగ్నికి ఆహుతయ్యాయని వివరించారు. ఇవాళ ఉదయం 10:22 గంటలకు అగ్నిప్రమాదం గురించి సమాచారం అందిందని ఆయన అన్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామని.. అప్పటికే మంటలు ఎగసి పడుతున్నాయని తెలిపారు. కెమికల్ ల్యాబ్ మెటీరియల్ మొత్తం రెండో అంతస్తులో ఉందని చెప్పుకొచ్చారు. అయితే రెండో అంతస్తుకు మంటలు వ్యాపించలేదన్నారు. మొదటి అంతస్తులో సెన్సిటివ్‌గా ఉన్న ప్లాస్టిక్ వస్తువుల కాలిపోయాయని వివరించారు.హార్డ్ డిస్కులు పూర్తిగా కాలిపోయాయా? పాక్షికంగా కాలాయా? అన్నది పరిశీలించాలని డీఎఫ్ఓ తెలిపారు.

# మిషన్ పదవ తరగతి పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి.





**నమస్తే భారత్/ భద్రాద్రి కొత్తగూడెం**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ పదవ తరగతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి శనివారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన “మిషన్ పదవ తరగతి” కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. మన జిల్లాలోని 111 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థికి రూ.5 లక్షలు, రెండవ స్థానానికి రూ.3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు, రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల టాపర్లకు రూ.1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాల టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని , విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం సైదేశ్వర రావు , శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రతినిధులు శ్రీహరిరావు, మేనేజర్ ఉపేందర్, ఎగ్జిక్యూటివ్ జగదీష్, సంబంధిత సిబ్బంది, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు దీటుగా మెగా సిటీ కారిడార్ రేవంత్ సర్కార్ పెంటాసిటీ మాస్టర్ ప్లాన్ ఆ 5 నగరాలను కలుపుతూ

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** తెలంగాణలో అభివృద్ధి అంతా హైదరాబాద్ చుట్టూనే కేంద్రీకృతమై ఉంది. ఇది కాదనలేని సత్యం. తెలంగాణ వ్యాప్తంగా డెవలప్‌మెంట్ జరగాలంటే నగరాలను విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హైదరాబాద్ తర్వాత అతి పెద్ద నగరాలుగా వరంగల్, కరీంనగర్ పట్టణాలు నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి సరికొత్త, వినూత్నమైన విజన్‌ను ఆవిష్కరించారు. ఇప్పటికే ‘ఫ్యూచర్ సిటీ’ పేరుతో హైదరాబాద్ రూపురేఖలను మారుస్తున్న ప్రభుత్వం.. తాజాగా వరంగల్ ట్రై సిటీలు– హుజూర్‌నగర్, కరీంనగర్ నగరాలను కలిపి ‘పంచనగరి’ ( ్రావత్ఖుఎఙఎ )గా తీర్చిదిద్దే బృహత్తర సంకల్పం తీసుకుంది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. కరీంనగర్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్ చేసిన ప్రకటన ఉత్తర తెలంగాణ భవిష్యత్తును మార్చే ఒక మాస్టర్ ప్లాన్‌లా కనిపిస్తోంది.ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలుగా ఉండగా.. సైబరాబాద్‌తో కలిపి అది ట్రై సిటీగా మారింది. ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ పూర్తయితే అది క్వాడ్ సిటీ అవుతుంది. అయితే, ఉత్తర తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వరంగల్, హన్మకొండ, కాజీపేట (త్రినగరి)




ప్రాంతాలను కరీంనగర్, హుజూరాబాద్‌లతో అనుసంధానిస్తూ ఒకే ‘సిటీ బెల్ట్’గా మార్చాలని రేవంత్ ప్లాన్ చేస్తున్నారు. ఇదే రేవంత్ రెడ్డి కలలుగంటున్న ‘పంచనగరి’.అభివృద్ధే ధ్యేయంగా.హైదరాబాద్ నగరంపై విపరీతమైన ఒత్తిడిని తగ్గించి, ఉపాధిని వికేంద్రీకరించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఈ కారిడార్‌లో వరంగల్, కరీంనగర్ నగరాల వెలుపల రింగ్ రోడ్లను () నిర్మించి, వాటిని అనుసంధానించడం ద్వారా రవాణా వేగవంతం చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండు నగరాల మధ్య భారీ ఇంటిగ్రేటెడ్ డంప్ యార్డ్‌ను ఏర్పాటు చేసి, బయో వేస్ట్ పవర్ ప్లాంట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం, ఐటీ సెక్టార్ హబ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు, ఇతర ఉపాధి మార్గాలకు ఈ ప్రాంతాన్ని కేంద్రంగా మార్చటం లక్ష్యంగా పెట్టుకున్నారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం పూర్తి చేయడం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు ఈ ప్రాజెక్టులో కీలకంగా మారనున్నాయి.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను రేవంత్ రెడ్డి మూడు మండలాలుగా విభజించారు. : హైదరాబాద్ లోపల ఉండే కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, , ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్ మధ్య ఉన్న తయారీ రంగం. =ూ=జు: రీజినల్ రింగు రోడ్డుకు అవల ఉండే వ్యవసాయ అనుబంధ రంగాల ప్రాంతం. ఈ విభజనలో వరంగల్–కరీంనగర్ కారిడార్ తెలంగాణకు మరో హైదరాబాద్‌లా నిలవనుంది. తెలంగాణ అభివృద్ధి అంటే కేవలం హైదరాబాద్ మాత్రమే కాకుండా.. టైర్–2 నగరాలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా సమతుల్య అభివృద్ధి సాధ్యవ ువుతుందని ప్రభుత్వం భావిస్తోంది. వరంగల్ ఇప్పటికే విద్యా కేంద్రంగా ఉంది. దానికి కరీంనగర్ పారిశ్రామిక శక్తి తోడైతే ఉత్తర తెలంగాణ ఒక శక్తివంతమైన గ్రోత్ ఇంజిన్‌గా మారు నుంది. స్థానిక యువతకు ఉపాధి లభించడమే కాకుండా, ఎస్టేట్, వ్యాపార రంగాలు కొత్త పుంతలు తొక్కే ఛాన్స్ ఉంది.

# మున్సిపాలిటీ పేదలకు ఉపాధి పనులు కల్పించాలి

**- ఐదో వార్డులో సిపిఎం ఇంటింటా ప్రచారం లో**

**-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలవాల వీరయ్య**



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న పేదలకు కేరళ తరహాలో ఉపాధి పనులు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శిక సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐదో వార్డులో సిపిఎం అభ్యర్థి అలవాల మహేష్ తరఫున ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలురు వ్యాపారస్తులను గిరిజనులను ఇంటి వద్దకుకు వెళ్లి ఓటును అభ్యర్థించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులలో ఉన్న పేదలకు ఉపాధి పనులు లేక సతమతమవుతున్న బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోకుండా వారిని గాలికి వదిలేసినట్లు వీరయ్య మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో జి రాంజీ నల్ల చట్టాన్ని తీసుకొచ్చిందని, దాంతోపాటు నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని దీంతో కార్మికులకు కార్మిక చట్టాలకు సామాజిక న్యాయానికి భంగం కలిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 12న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేస్తూనే ఇదే సందర్భంగా జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో సిపిఎం పార్టీ బలపరుస్తున్న అభ్యర్థుల సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, మండల కమిటీ సభ్యులు కందాల రమేష్, అభ్యర్థులు అలవాల మహేష్, అలవాల ఏకమ్మ, శైలజ, నాయకులు ఎల్లయ్య, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

# మార్చి 15 నుంచి అమల్లోకి వాహన్ ఇక ఆర్‌సీ కోసం ఎదురుచూపులు ఉండవు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :**తెలంగాణ రాష్ట్రంలోని వాహనదారులకు ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. వాహనాల రిజిస్ట్రేషన్, సంబంధిత సేవలను పూర్తిగా సరళతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి చెందిన ‘వాహన్’ పోర్టల్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయ ంచింది. ఈ కొత్త విధానం మార్చి 15 నుంచి అధికారికంగా ప్రారంభం కానుంది. దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, పారదర్శకమైన సేవలు నేరుగా ప్రజల అరచేతిలోకి రానున్నాయివాహన్ పోర్టల్‌తో మారనున్న సేవలు:ఇప్పటివరకు రాష్ట్ర రవాణా శాఖ సొంత సాఫ్ట్‌వేర్ ద్వారా సేవలను అందించేది. అయితే, ఇప్పుడు జాతీయ స్థాయి పోర్టల్ అయిన ‘వాహన్’లోకి మారడం వల్ల వాహనదారులకు అనేక లాభాలు కలగనున్నాయి.పేపర్‌లెస్ రిజిస్ట్రేషన్: కొత్త వాహనం కొన్నప్పుడు ఆర్‌టీఓ ఆఫీసుకి వెళ్లి గంటల కొద్దీ లైన్లలో నిలబడాల్సిన పని ఉండదు. డీలర్ పాయింట్ వద్దే ఆన్‌లైన్‌లో




పత్రాలను అప్‌లోడ్ చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు.స్మార్ట్ ఆర్‌సీ నేరుగా ఇంటికే: రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యాక, మీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ నేరుగా పోస్ట్ ద్వారా మీ ఇంటి చిరునామాకే వస్తుంది. దీనివల్ల ఆఫీసుల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుంది.నేషనల్ డేటాబేస్ అనుసంధానం: మీ వాహనం వివరాలన్నీ జాతీయ స్థాయి డేటాబేస్‌లో ఉండటం వల్ల, దేశంలో ఎక్కడైనా ట్రాఫిక్ పోలీసులు అడిగినప్పుడు ఆన్‌లైన్‌లో వివరాలు చూపెట్టడం సులభం అవుతుంది.ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు: గ్రీన్ ట్యాక్స్, లైఫ్ టైమ్ ట్యాక్స్ లేదా ఇతర రుసుములను నేరుగా పోర్టల్ ద్వారా డెబిట్/క్రెడిట్ కార్డులు లేదా యూపీఐ ) ద్వారా చెల్లించవచ్చు.ఎందుకు ఈ నిర్ణయం?రవాణా శాఖలో అవినీతిని అరికట్టడానికి, ప్రజలకు త్వరితగతిన సేవలను అందించడానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ‘వాహన్’తో పాటు లైసెన్స్ సేవల కోసం ఇప్పటికే ‘సారథి’ () పోర్టల్‌ను రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నారు. మార్చి 15 నుంచి రెండు వ్యవస్థలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో తెలంగాణ రవాణా శాఖ పూర్తి డిజిటలైజ్ కానుంది.

# మీ ఆడబిడ్డకు ఓ అవకాశం మీ ఆశీర్వాదంతో అభివృద్ధి సాధ్యం!”

**ప్రజల ఆశీర్వాదమే బలం.సేవే నా అసలు రాజకీయము!”**

**మల్లం ప్రవీణ అనిల్**



**డోర్నకల్ ఫిబ్రవరి 7(నమస్తే భారత్)...**

డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో 10వార్డు అభ్యర్థి మల్లం ప్రవీణ అనిల్ ప్రజలను ఆకట్టుకునే హామీలతో ముందుకు వస్తున్నారు. కౌన్సిలర్‌గా అవకాశం కల్పిస్తే తన వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె స్పష్టం చేశారు. ప్రజల ఆశలు, అవసరాలు తనకు తెలుసని, వార్డు సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించడమే తన లక్ష్యమని తెలిపారు.తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పేదలకు సంక్షేమ పథకాల చేరువ --- ఇవన్నీ తన ప్రాధాన్య కార్యక్రమాలుగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, యువత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి వార్డు అభివృద్ధిని సమగ్రంగా తీసుకెళ్తానని చెప్పారు.ప్రజలు నాపై నమ్మకం ఉంచి గెలిపిస్తే, పదవిని అధికారంగా కాకుండా బాధ్యతగా భావిస్తాను. ప్రతి ఇంటికి చేరి సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపిస్తాను అని మల్లం ప్రవీణ అనిల్ పేర్కొన్నారు. అభివృద్ధి కోసం పార్టీ భేదాలు పక్కనబెట్టి అందరితో కలసి పనిచేస్తానని ఆమె అన్నారు.ప్రజల ఆశీర్వాదమే తన బలం అని, వార్డు అభివృద్ధి ద్వారానే ప్రజల రుణం తీర్చుకుంటానని స్పష్టం చేస్తూ మద్దతు కోరారుప్రజల సేవే లక్ష్యంగా మీ ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్నాను. ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే, మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. ప్రతి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కారం కోసం కృషి చేస్తాను. అభివృద్ధే నా ధ్యేయం, ప్రజలే నా బలం.

# విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేలా సిలబస్‌లో మార్పులు

**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 7:** కాకతీయ విశ్వవిద్యాలయంలో బోధన, పరిశోధనల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా పాఠ్యప్రణాళికలో విస్తృతమైన, సమకాలీన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయంలోని సైన్స్ విభాగాధిపతులు, పాఠ్యప్రణాళిక కమిటీ అధ్యక్షుడు, సైన్స్ విభాగాల డీన్ జి.హనుమంతు సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వీసీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేలా, సమాజ అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పులు తీసుకురావాలని సూచించారు. 2026– 27 విద్యా సంవత్సరం నుంచే ఈ మార్పులు అమలులోకి వచ్చే విధంగా ఒక నెల వ్యవధిలో పాఠ్య ప్రణాళికను పునఃసిద్ధం చేయాలని ఆయా విభాగాలను ఆదేశించారు. ప్రతి సబ్జెక్టుకు అనుగుణంగా భారతీయ జ్ఞాన వ్యవస్థ (ఇండియన్ నాలెడ్జ్? సిస్టమ్)కు సంబంధించిన అంశాలను పాఠ్య ప్రణాళికలో తప్పనిసరిగా చేర్చాలని సూచించారు.భారతదేశానికి చెందిన సంప్రదాయ విజ్ఞానం, శాస్త్రీయ ఆలోచనలు, పరిశోధనా విధానాలు విద్యార్థులకు అవగాహన కలిగేలా ఈ అంశాలు ఉండాలని పేర్కొన్నారు.



విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడేలా విలువాధారిత అదనపు కోర్సులు (వాల్యూ అడిషన్ కోర్సులు) ప్రతి విభాగంలో తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. సిలబస్ ను రూపొందించే సమయంలో పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, పరిశ్రమలు, ఇతర సంబంధిత వర్గాల (స్టేక్ హోల్డర్లు) అభిప్రాయాలు, సూచనలు కూడా తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీ సామర్థ్యాన్ని పెంచుతుందని. ప్రస్తుత ప్రపంచ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)తోపాటు క్వాంటం సాంకేతికతల వంటి ఆధునిక, భవిష్యత్ ప్రాధాన్యత కలిగిన అంశాలను పాఠ్య ప్రణాళికలో పొందుపరచాలని ప్రతాప్‌రెడ్డి సూచించారు. ఇది విద్యార్థుల్లో అంతర్జాతీయ స్థాయిలో పోటీ సామర్థ్యాన్ని పెంచుతుందని, ప్రతి కోర్సుకు సంబంధించి కోర్సు ఫలితాలు, కార్యక్రమ ఫలితాలు, కార్యక్రమానికి ప్రత్యేకమైన ఫలితాలను (కోర్సు అవుట్ కమ్‌లు, ప్రోగ్రాం అవుట్ కమ్ లు, ప్రోగ్రాం స్పెసిఫిక్ అవుట్ కమ్‌లు) స్పష్టంగా పాఠ్యప్రణాళికలో పొందుపరచాలని ఆయా విభాగాల అధ్యయన మండలి సభ్యులు(బోర్డు ఆఫ్ స్టడీస్) ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా కోర్సుల రూపకల్పనలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరిశోధన దృక్పథం, ఉద్యోగావకాశాలు, సమకాలీన సమాజ సమస్యలకు పరిష్కారాలు సూచించే అంశాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠ్యప్రణాళిక విద్యార్థులను ఉద్యోగోన్ముఖులుగా, పరిశోధనాభిలాషులుగా తీర్చిదిద్దేలా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ సైన్సు విభాగాల విభాగాధిపతులు, పాఠ్యప్రణాళిక అధ్యక్షుడితోపాటు డీన్ ఆచార్య జి.హనుమంతు, పరిక్షల నియంత్రణ అధికారి రాజేందర్, కాంపస్ కాలేజీ టి.మనోహర్, ఐ.క్యు.ఎ.సి. డైరెక్టర్ ఎస్.నరసింహచారి, బి.వెంకట్రామరెడ్డి, మామిడాల ఇస్తారి పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలుగా మల్కాజిగిరి, సైబరాబాద్ - గ్రేటర్‌లో 6 కొత్త జోన్లు

**హైదరాబాద్:** 300 డివిజన్లతో దేశంలోనే అతి పెద్ద మహానగరంగా విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?(జీహెచ్ఎంసీ)ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 10వ తేదీన మూడు కార్పొరేషన్లుగా విభజించనుంది. ఈ నేపథ్యంలోనే ఆయా కార్పొరేషన్లు ఏ విధంగా ఏర్పాటు కానున్నాయి? వాటి పేర్లు ఏంటి? ఎంత జనాభాతో ఏర్పాటు కాబోతున్నాయనే ప్రశ్నలు హైదరాబాద్? నగరవాసుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ప్రస్తుత కార్పొరేటర్ల పదవీకాలం పూర్తవనుండటంతో తర్వాత నగర పాలన ఏ విధంగా ఉండనుందనేటువంటి చర్చ ప్రస్తుతం జరుగుతోంది.17 ఏళ్ల తర్వాత ప్రత్యేక అధికారి పాలన : భాగ్యనగరంలో? 17 ఏళ్ల తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలన రాబోతుంది. పాలకమండలి లేనప్పుడు మేయర్‌కు సమాన హోదాలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారులను నియమించి పరిపాలనను నిర్వర్తిస్తుంది. చివరి సారిగా 2008 సెప్టెంబరు 4వ తేదీ నుంచి 2009 డిసెంబరు 4వ తేదీ వరకు ఎస్.పి.సింగ్ కమిషనర్, ప్రత్యేక అధికారి హోదాలో జీహెచ్ఎంసీ పరిపాలన బాధ్యతలను చేపట్టారు. ఆయనకు ముందు అంటే 12 మున్సిపాలిటీలను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసినప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మొట్టమొదటి కమిషనర్, స్పెషల్ ఆఫీసర్?గా సి.వి.ఎస్.కె.శర్మ నియామకం అయ్యారు. ఆయన 2007 ఏప్రిల్ 16వ తేదీ నుంచి 2008 సెప్టెంబరు 4వ తేదీ వరకు పని చేశారు.జనాభా 1.34 కోట్లు : పాత జీహెచ్ఎంసీలో రమారమి కోటి మంది జనాభా ఉండేది. పాత గ్రేటర్ హైదరాబాద్‌తో పోలిస్తే ఆయా స్థానిక సంస్థలు రెట్టింపు విస్తీర్ణంలో ఉన్నాయి. జనాభా మాత్రం 30లక్షలే. వాటి పరిధిలో 47 డివిజన్లు ఏర్పాటయ్యాయి.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 1



# విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు



పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్థానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీపే ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషజగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# అమెరికాతో ఒప్పందం మనకే నష్టం

## మన రైతులకు తీరని అన్యాయం జరగనుంది

## ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ విమర్శలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల అమెరికా రైతులకే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇటీవల విడుదల చేసిన అమెరికా- భారత్ సంయుక్త ప్రకటనలో.. ఆ ఒప్పందంకి సంబంధంచిన వివరాలేమీ లేవు. భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదనే విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. అలాగే రష్యా నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తే 25 శాతం జరిమానాను భారత్‌పై తిరిగి విధించ్చని అమెరికా ప్రకటించింది' అని రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడిని ఆయన విమర్శించారు. ట్రంప్‌తో మోడీ దిగిన ఫొటోలను ప్రస్తావిస్తూ.. 'ఫొటో ఆప్స్ భారతదేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని, దౌత్య వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతీయ రైతులను పణంగా పెట్టి అమెరికన్ రైతులకు సహాయం చేయడానికి భారతదేశం దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. ఈ ఒప్పందంతో అమెరికా నుండి భారత్ వార్షిక దిగుమతులు మూడురెట్లు పెరుగుతాయి. మన దీర్ఘకాల వస్తువుల వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. భారత్ నుంచి అమెరికాకు ఐటి, ఇతర సేవల ఎగుమతులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతుంది. అలాగే అమెరికాకు ఎగుమతులు చేసే భారత్ వస్తువులపై గతకంటే ఎక్కువ సుంకాలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే.. ట్రంప్‌ను చేసుకున్న కౌగిలింతలు, దిగిన ఫొటోలు పెద్దగా ఫలించలేదు. నమస్తే ట్రంప్.. హౌడీ మోడీపై స్కోర్ చేసింది. స్నేహితుడు ఇకపై స్నేహితుడు కాదు అని జైరాం రమేశ్ అన్నారు.

# నిరుద్యోగులకు నకిలీ డిఎస్పీ టోకరా

## ఉద్యోగాల పేరుతో లక్షల్లో వసూళ్లు

## అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు

**విశాఖపట్నం,ఫిబ్రవరి7:** పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి అమాయకుల నుంచి లక్షలు కొట్టేశాడో దుర్మార్గుడు. చెల్లుబోయిన లోచన కుమార్ అనే వ్యక్తి నకిలీ డీఎస్పీ వేషంలో లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడ్డాడు. ఈ వ్యవహారం ప్రస్తుతం.. విశాఖ నగరంలో సంచలనం సృష్టిస్తోంది. 2019 నుంచి 2026 వరకు తాను డీఎస్పీ, ఎస్పీ అని చెబుతూ పలు మోసాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై విశాఖ పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేపట్టారు. నెల్లూరు డీటీసీ(డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్)లో గెస్ట్ ఫ్యాకల్టీగా వెళ్లిన నకిలీ డీఎస్పీ.. పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. నెల్లూరులో దొరికిన నకిలీ డీఎస్పీని విశాఖపట్నానికి తీసుకువచ్చారు పోలీసులు. గ్రూప్ 1 పరీక్షల్లో సత్తా చాటినట్లు లోచన కుమార్ పలు పత్రికల్లో ఫేక్ ప్రచారాలు చేశాడు. అతడిపై విశాఖ సిటీ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ పీఎస్‌లో రెండు కేసులు, ఎంవీపీ పీఎస్, మల్కాపురం పీఎస్, ఫోర్త్ టౌన్ పీఎస్‌లలో చీటింగ్, ఎక్స్‌టార్షన్, జాబ్ ఫ్రాడ్ వంటి కేసులపై ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. సివిక్ సెంటర్ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్నట్లు సోషల్ మీడియాలో బిల్డప్ ప్రచారాలకు దిగాడు. లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం పోలీసులు విచారణ చేపట్టారు. నకిలీ డీఎస్పీ లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇతనికి సహకరించిన వ్యక్తులు ఇంక ఎవరైనా ఉన్నారా, నగదు లావాదేవీలు ఎవరెవరి ఖాతాల్లోకి వెళ్లాయా అని ఆరా తీస్తున్నారు. ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నాయా అనే కోణాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం.

ఈ కేసు నేపథ్యంలో పోలీసులు అభ్యర్థులకు ముఖ్య సూచనలు చేస్తున్నారు. పోలీస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరు డబ్బులు అడిగినా వెంటనే అప్రమత్తంగా ఉండాలని, అధికారిక నోటిఫికేషన్లు, నియామక ప్రక్రియల ద్వారానే ఉద్యోగాలు వస్తాయని పోలీసులు గుర్తు చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి డబ్బులడిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# ముంబై మేయర్ పదవి బిజెపికే



## బిజెపి మేయర్ అభ్యర్థిగా రితూ తావ్డే

## డిప్యూటి మేయర్‌గా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘాడి

## నామినేషన్లు దాఖలు..11న ఎన్నిక

**ముంబై,ఫిబ్రవరి7:** ముంబయి మేయర్ పదవిని బిజెపి దక్కించుకోవడం ఖాయమైంది. ఈ క్రమంలో అధికార మహాయుతి కూటమి అభ్యర్థిని ఖరారు చేసింది. భాజపా కార్పొరేటర్ రితూ తావ్డే ఈ బరిలోకి దిగనున్నట్లు ఆ పార్టీ నేత అమిత్ సతమ్ ప్రకటించారు. పార్టీ అగ్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానికంగా భాజపా సీనియర్ నేత అయిన రితూ మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ విద్యా కమిటీ అధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవం కూడా ఆమెకు ఉంది. ఇక, డిప్యూటీ మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘాడిని ఎంపిక చేసినట్లు సతమ్ వెల్లడించారు. రితూ, సంజయ్‌లు శనివారం నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 11న మధ్యాహ్నాం ఈ మేయర్ ఎన్నిక జరగనుంది. కాగా.. బృహన్ ముంబయి కార్పొరేషన్ బీఎంసీలో 227 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 118 చోట్ల (భాజపా 89, శివసేన 29) గెలుపును కైవసం చేసుకుంది. ఇక, శివసేన (యూబీటీ) 65, దాని మిత్రపక్షాలైన మహారాష్ట్ర నవనిర్మాణ సేన 6, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (శరద్‌పవార్) 1, కాంగ్రెస్ 24, ఏఐఎంఐఎం 8, ఎన్సీపీ (అజిత్ పవార్) 3, సమాజ్ వాద్ పార్టీ 2 స్థానాలను దక్కించుకున్నాయి. అయితే బిజెపి పైచేయి సాధించడంతో ఇప్పుడు మేయర్ కోసం పట్టుపట్టింది.

# ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర



## పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్ర బిజెపి

## ఎపి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**తిరుపతి,ఫిబ్రవరి7:**మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని,పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచుతున్నట్లు బూటకపు మాటలు చెబుతున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు.గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని,రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయని,రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు.మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివద్ధి పథంలో దూసుకుపోతుందని వైయస్ షర్మిల తెలియజేశారు.పై కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు,కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మావుడూరు వెంకటాచలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊరెళ్తున్నారా? - ఇంట్లో ఈ పనులు చేసి వెళ్లడం తప్పనిసరి






పండగ కదా, ఊరెళ్లి తీరాల్సిందే. కాకపోతే తిరిగొచ్చాక ఇంటి తలుపు తెరిస్తే అంతా గజిగజి. చిన్న తప్పిదాలు పెద్ద ప్రమాదాలకు కారణమవుతాయి కూడా. ఆ పరిస్థితి రాకూడదంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!సమాచారం గోప్యంగా : ఏదైనా సొంత ఊరు, కొత్త ప్రదేశాలు, ఫ్యామిలీ ట్రిప్ ఇలా ఎక్కడికెళ్లినా సోషల్ మీడియాల్లో అప్?లోడ్ చేస్తున్నాం. దీనివల్ల ఇంట్లో ఎవరూ లేరనే సంకేతం బయటకు వెళుతుంది. కాబట్టి, మీ వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంచడం మంచిదివిలువైన వస్తువులు : ఊరెళ్లినప్పుడు కొన్ని అనుకొని కారణాల వల్ల ఒక రోజు ఆలస్యమవుతుంది. కాబట్టి, ఇంట్లోని నగదు, బంగారం బ్యాంకులోనో, నమ్మకమైన వారి దగ్గరో ఉంచడం మేలు.అన్?ప్లగ్ చేయడం : ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుదాఘాత ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అలా కాకుండా ఉండాలంటే, బయటకు వెళ్లే ముందు టీవీలు, కంప్యూటర్లు, ఇతర విద్యుత్తు ఉపకరణాలను అన్?ప్లగ్ చేయాలి. అవసరమైతే మైక్రో సర్క్యూట్ బ్రేకర్ (మినియేచర్ సర్క్యూట్ బ్రేకర్) వేయించుకోవడం మంచిది. ఇది విద్యుత్తు ఓవర్?లోడ్ లేదా షార్ట్ సర్క్యూట్ కాకుండా నియంత్రిస్తుంది.నలుగురిలో అందంగా కనిపించాలనుకుంటున్నారా? - ఈ ఫ్యాషన్ రూల్స్ పాటిస్తే చాలు!వాటిపై ఫోకస్ : సీసీ కెమెరాలు మెయిన్ డోర్, గేటు వైపు ఫోకస్ చేయాలి. మొబైల్ నోటిఫికేషన్స్? ఆన్?లో ఉంచాలి. అలాగే, వాటర్ ట్యాంక్ మోటార్ ఆఫ్ చేయడం, గ్యాస్ సిలిండర్ నాబ్ పూర్తిగా మూసేయాలి.

గమనిస్తూ ఉండమని : ఇంటికి రోజూ వచ్చేవారు అంటే పాలు, కూరగాయలు, వార్తాపత్రికలు అందించే వారికి, ఇరుగుపొరుగు వారిని మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పండి. మీ ఇంటి వద్ద ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే మీకు వెంటనే సమాచారం ఇవ్వమని సూచించండి. అలాగే, మీరు ఊరికి వెళ్లేటప్పుడు పోలీసులకు కూడా సమాచారం ఇవ్వండి.కిటికీలు మూసివేయడం : అలంకరణ, ఫర్నిచర్ వస్తువులపై వస్త్రం లేదా వార్తాపత్రికలు కప్పండి. అలాగే దుమ్ము, ధూళి, కీటకాలు లోపలకు రాకుండా కిటికీలన్నీ మూసివేయాలి. వంట గదిలో కిటికీలు తెరిచి ఉంచితే పురుగులు లేదా కీటకాలు చేరి పదార్థాలను కలుషితం చేస్తాయి.బయటపడేయాలి : మీరు ఊరికి వెళ్లే ముందు ఇంట్లోని చెత్తబుట్టను ఖాళీ చేయండి. పాడయ్యే పండ్లు, కూరగాయలు, మిగిలిపోయిన ఆహార పదార్థాలను బయట పడేయాలి. అలాగే, ఫ్రిడ్జ్?లో పాడయ్యే ఆహార పదార్థాలుంటే తీసేయాలి. ఒకవేళ నిల్వ ఉంచినట్లయితే అవి దుర్వాసన వస్తాయి. సోఫా, ఇతర ప్రాంతాల్లో నాఫ్తలిన్ గోళీలు ఉంచినట్లయితే చెడు వాసన రాదు.మొక్కలు, పెంపుడు జంతువులు : మీ ఇంటి ఆవరణలో మొక్కలుంటే రెండు రోజులకోసారి నీరు పోసేలా ఎవరికైనా చెప్పండి. లేకపోతే నీరు నిల్వ ఉండే బాటిల్ పద్ధతి ఉపయోగించడం మంచిది. అలాగే, పెంపుడు జంతువులుంటే బాధ్యతగా చూసుకునే వ్యక్తికి అప్పగించాలితిరిగి వచ్చాక : ప్రయాణం చేసి వచ్చాక ఎక్కడ పడితే అక్కడ బ్యాగ్?లు పడేయకండి. ఇల్లంతా ఒకేసారి సర్దడం కంటే గదుల వారీగా శుభ్రం చేయడం మేలు. ఫ్రిడ్జ్?లో తాజా పండ్లు, కూరగాయలు పెట్టే ముందు ఒకసారి శుభ్రం చేయడం మంచిది.

# ఇంటి ఆరోగ్యానికి 'పంచ సూత్రాలు' – ఇవి పాటిస్తే చాలా స్పీడ్‌గా ఇల్లంతా క్లీన్!



: మరి కొన్ని రోజుల్లో కొత్త ఏడాది వస్తుంది. దీంతో ఇల్లంతా శుభ్రం చేద్దాం, కొత్తగా అలంకరిద్దాం అనుకుంటాం. కానీ, ఇంట్లో పేరుకుపోయిన పిల్లల వస్తువులు పాత సామాన్లు, దుస్తుల్నీ తీయడానికి ఓ పట్టాన మనసు రాదు. ఎలాగో గుండె దిటవు చేసుకుని తీద్దాం అనుకున్నా, ఎక్కడ మొదలుపెట్టాలో అర్థం కాదు. ఇలాంటప్పుడు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం!

పిల్లలు పుట్టినప్పటి నుంచి వాళ్లకోసం రకరకాల దుస్తులు, ఆట వస్తువులు, బొమ్మలు, పుస్తకాలు, ఫర్నిచర్ కొంటుంటాం. వీటితో ఇల్లు సగం వాటితోనే నిండిపోతుంది. అంతేకాకుండా, మన జ్ఞాపకాలు, చిన్ననాటి పుస్తకాల నుంచి స్నేహితులు ఇచ్చిన కానుకలు, పెళ్లయిన కొత్తల్లో శ్రీవారు ప్రేమతో కొనిచ్చినవీ నాన్న తెచ్చినవీ, అమ్మ అల్లినవీ.. ఇలా కబోర్డులన్నీ తెరచి చూడాలే కానీ మన ఇల్లే ఓ చిన్నపాటి మ్యూజియం. ఇవి చాలవన్నట్లు.. నిత్యం కొత్తగా వస్తోన్న గృహోపకరణాలతో పాతవి కొన్ని ఆటకెక్కుతాయి. మరికొన్ని స్టోర్ రూం, షెల్ఫుల్లోకి చేరతాయి. అలాగని, ఏ వస్తువులను పారేయలేం. దీంతో ఇల్లు సర్దడం వాయిదా వేస్తుంటాం. ఫలితంగా, ఇల్లంతా సామాన్లతో నిండి, గందరగోళంగా అనిపిస్తుంది. ఈ క్రమంలో, ఆ పాత సామాన్ల నిండా దుమ్మూధూళీ చేరి లేనిపోని అనారోగ్య సమస్యలు వస్తాయి.

ఎప్పటికప్పుడు : వాస్తవానికి, ఇలా పాతవాటిని దాచడం ఒక రకమైన మానసిక వ్యాధే అంటున్నారు నిపుణులు. ఇది ముదిరితే మరింత కష్టమని చెబుతున్నారు. ఎందుకంటే, జ్ఞాపకాలు మనలో ఉండాలి కానీ వాటితోనే ఇంటిని నింపేయకూడదని పేర్కొంటున్నారు. కాబట్టి, కాసేపు గుండె రాయి చేసుకుని వాటిమీద మమకారం చంపుకొని పేరుకుంటోన్న వస్తువుల్ని ఎప్పటికప్పుడు తీసేయాలని సూచిస్తున్నారు. దానికిదే మంచి సమయమని సలహా ఇస్తున్నారు. అయితే ఎక్కడ మొదలెట్టాలి, వాటిని ఎలా పంచివ్వాలి అన్నదే సమస్య అని తెలియజేస్తున్నారు అందుకే, పంచ సూత్రాల్ని అనుసరించేయాలని సలహా ఇస్తున్నారు.మీ పిల్లలకు "ఫస్ట్ ఎయిడ్" తెలుసా? – ఇలా నేర్పించాలంటున్న నిపుణులు!

ఎలా ప్రారంభించాలి? :టైమ్ సెట్ చేసుకోండి : మనలో చాలామంది చేద్దాంలే అనుకుంటూ వాయిదా వేసేవాళ్లే ఎక్కువ. అందుకే ఈ పాతవి తీసేయడానికి రోజుకి 5 నుంచి 10 నిమిషాలు పెట్టుకోవాలంటున్నారు నిపుణులు. ఇదో అలవాటుగా మారుతుందని చెబుతున్నారు.

స్నో బాల్ పద్ధతి : ముందు ఒక్క వస్తువుతో ప్రారంభించండి. అలాంటి వస్తువులు ఇంకేం ఉన్నాయా అని చూడండి. మెల్లగా దీన్ని ఓ ఉద్యమంలా ప్రారంభించాలని తెలియజేస్తున్నారు.

5-5-5 ఫార్ములాతో: ఇంట్లోని అయిదు డ్రాలు లేదా అల్మరాల్ని ఎంపిక చేసుకోండి. అందుకు, 5 రోజులు కేటాయించండి. అయిదేసి వస్తువులు చొప్పు తీసేయాలని పేర్కొంటున్నారు.

2-2-2 సూత్రంతో: రోజు రెండు వస్తువులు పారేయండి. రెండు వస్తువులు దానం చేయండి. మరో రెండు వస్తువులు మళ్లీ వాడండి. దుస్తుల్లాంటివి తీసేయాలి అనుకున్నప్పుడు ఈ ట్రిక్ పాటించాలని సూచిస్తున్నారు.కనిపించేవి: ఇంట్లో వస్తువులు తీసేటప్పుడు ముందు డ్రెస్సింగ్ టేబుల్, టీవీ షెల్ఫులు, కిచెన్ గట్టుమీదా.. ఇలా బయటకు కనిపించేవన్నీ తీసేయండి. ఇలా చేస్తే, కొన్నిరోజుల్లోనే ఇల్లంతా క్లీన్ అండ్ గ్రీన్ అవుతుందంటున్నారు.

వుట్ బాక్స్ : ఇంట్లో ఉన్న ప్రతి గదిలో నాలుగు బాక్సులు పెట్టుకోండి. వాటి మీద స్థానభ్రంశం, విరాళం, చెత్త, తెలిసిన వాళ్లకివ్వడం అని రాయండి. వాటిలో, అస్సలు పనికిరావు అనుకున్న పాత్రలు, దుస్తులు, సౌందర్య ఉత్పత్తులు ట్రాష్?లోచెత్త, విరాళం, తెలిసిన వాళ్లకివ్వడం, స్థానభ్రంశం అని రాయండి. అంటే, అస్సలు పనికిరావు అనుకున్న దుస్తులు, సౌందర్య ఉత్పత్తులు, పాత్రలు ట్రాష్‌లో వేసేయండి. బాగున్నాయి కానీ వాడటం లేదు అనుకున్నవి ఏ మాత్రం ఆలోచించకుండా తెలిసినవాళ్లకో లేదంటే విరాళం బాక్సులో వేసి ఏ ఆశ్రమానికో స్వచ్ఛంద సంస్థలకో ఇవ్వామంటున్నారు నిపుణులు. కొన్ని వస్తువులు ఉంటాయి. వాటిని ఎవరికీ ఇవ్వలేం, పారేయలేం. అలాంటి వాటిల్లో పుస్తకాల మీదున్న మమకారంతో చిన్నప్పటి నోట్సుల నుంచి దాచి ఉంచుతాం. అలాగే, ఒకప్పటి వాల్?క్లాక్, పేజర్, కెమెరా, టేప్‌రికార్డర్ వంటివీ ఉంటాయి. ఇవన్నీ ఎవరికీ పనికి రావు. ఇలాంటి వస్తువులు సేకరించే వాళ్లకు ఇవ్వామని సలహా ఇస్తున్నారు. పింగాణీ, గాజు వస్తువులు ఎక్కడ పగులుతాయో అన్న భయంతో దాచిపెడుతుంటాం. ఎన్నాళ్లని అలా, తీసి వాడటం మొదలుపెట్టాంటున్నారు నిపుణులు. లేదంటే, అవి ఎప్పటికీ అల్మరాల్లో మిగిలిపోతాయని తెలియజేస్తున్నారు.

80/20 : కిచెన్, దుస్తులు ఉపకరణాల్లో 20 శాతం మాత్రమే వాడుతుంటాం. మిగిలినవి వాటిని ఎప్పుడోగానీ వాడం. అలాంటివన్నీ తీసేస్తే ఇల్లు విశాలంగా కనిపిస్తుంది, మనసుకీ ప్రశాంతంగా ఉంటుందంటున్నారు నిపుణులు. ఫోన్ యాప్స్‌కీ కూడా ఈ సూత్రం వర్తిస్తుందని పేర్కొంటున్నారు.తీసేయండి : సొరుగుల్లో (ఞతీఖషవతీ) పేరుకున్నవన్నీ తీసేయాలి అని పెట్టుకోండి. ఓసారి బయటకు తీసి, వాటినో ప్లాస్టిక్ డబ్బాలో వేసి కనిపించేలా పెట్టండి. వాటిలో మూడునెలల్లో వాడినవే డ్రాలో పెట్టి మిగిలినవన్నీ నిర్మొహమాటంగా తీసేయాలని సూచిస్తున్నారు.రివర్స్ హ్యాంగర్ ట్రిక్ : వార్డ్‌రోబ్‌లో వేలాడదీసినవన్నీ హ్యాంగర్ గోడవైపు తిప్పి పెట్టండి. వాడినది ముందువైపునకు ఉంచాలంటున్నారు నిపుణులు. 6 నెలల తర్వాత మీరు ఎన్ని వాడుతున్నారో తెలిసిపోతుందని చెబుతున్నారు. ఈలోగా అస్సలు తీయనివి ఉంటే ఏమాత్రం ఆలోచించకుండా తీసేయాలని సలహా ఇస్తున్నారు.వాడేయండి : ఈ క్రమంలో కొనుకున్నవన్నీ వాడేయాలి అన్న నియమాన్ని ముందే పెట్టుకోండి. అవి అయ్యేవరకూ వేరేవి కొనవద్దంటున్నారు నిపుణులు. సౌందర్య ఉత్పత్తులకి ఈ సూత్రం చక్కగా సరిపోతుందని చెబుతున్నారు.

# పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి- ఒక్కసారి దర్శిస్తే కుటుంబ కలహాలు, ఏలినాటి శని దోషాలు తొలగిపోతాయ్!






శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వెలసిన పుణ్య క్షేత్రాలు నవ నరసింహ క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. నవ నారసింహ క్షేత్రాల్లో నృసింహుడు స్వయంభువుగా వెలసి ఉండడం వల్ల ఈ క్షేత్రాలు అత్యంత మహిమాన్వితమైన క్షేత్రాలుగా ఖ్యాతి పొందాయి. ఈ క్రమంలో పెంచలకోన గ్రామంలో వెలసిన పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం నవ నారసింహ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఈ క్షేత్రంలో నరసింహ స్వామి చెంచులక్ష్మి సమేతుడై వెలసి ఉండడం విశేషం. ఈ కథనంలో శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్ర విశేషాలు తెలుసుకుందాం.పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం ఎక్కడుంది? పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రం నెల్లూరు నగరం నుంచి 80 కిలోమీటర్ల దూరంలో వెలసి ఉంది. శకుంతల దుష్యంతుల పుత్రుడు భరతుడు తన బాల్యంలో ఈ ప్రాంతంలో సంచరించాడని ప్రతీతి. భరతుడు ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగాడని, అతనిని పెంచిన కణ్వమహర్షి ఈ ప్రాంతంలో తపస్సు ఆచరించారని అంటారు. కణ్వ మహర్షి ఆశ్రమం పక్కనే వున్న ఏరును కణ్వలేరుగా పిలిచేవారని కాలక్రమేణా అది కండలేరుగా మారినట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. పెంచలకోనలో కండలేరు అతి పెద్ద జలాశయం.స్థల పురాణంనారసింహ పురాణం ప్రకారం, కృత యుగంలో హిరణ్యకశ్యపుని సంహరించిన తరువాత నరసింహ స్వామి అనేక ప్రాంతాల్లో సంచరించాడు. తన పయనంలో నరసింహ స్వామి సేదతీరిన ప్రదేశాలు నవ నరసింహ క్షేత్రాలుగా ప్రసిద్ధి చెందాయి. ఈ క్రమంలో నరసింహ స్వామి శేషాచలం కొండల్లో ఉగ్ర రూపంలో గర్జిస్తూ సంచరిస్తుండగా ఆయనకు చెంచు రాజు కుమార్తె చెంచులక్ష్మి తారసపడింది. స్వామి ఉగ్రరూపం చూసి చెంచులక్ష్మి చెలికత్తెలు పారిపోగా చెంచులక్ష్మి మాత్రం ధైర్యంగా నిలబడి ఉండటాన్ని చూసిన స్వామి ఆమె ధైర్యానికి ముగుడై ఉగ్రరూపాన్ని విడిచి శాంతించాడంట! తరువాత నరసింహ స్వామి చెంచు రాజుకు కప్పం చెల్లించి చెంచులక్ష్మిని వివాహమాడాడని, ఆమెను పెనవేసుకుని ఇక్కడే శిలారూపంలో వెలిశాడని అంటారు. అందుకే ఇక్కడ స్వామిని లక్ష్మీనరసింహస్వామిగా కొలుస్తారు.

మరో కథనంపెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రానికి సంబంధించిన మరో కథనం కూడా ప్రచారంలో ఉంది. పెంచలకోనకు ఆరు కిలోమీటర్ల దూరంలో గోనుపల్లికి చెందిన ఒక బోయ గొర్రెల కాపరి గొర్రెలు తీసుకుని పెంచలకోన అడవిలోకి వెళ్లాడు. ఆ సమయంలో నరసింహ స్వామి వృద్ధుని రూపంలో బోయ కాపరికి కనిపించి ఇలా అన్నారట. 'నరసింహ స్వామి శిలా రూపంలో ఇక్కడ వెలసి ఉన్నారు. ఈ విషయం గ్రామంలోని ప్రజలకు తెలిపి ఇక్కడ ఆలయం నిర్మించాలని చెప్పు' అని అన్నారట. అయితే స్వామి గొర్రెల కాపరిని అక్కడ నుంచి వెనుదిరిగి చూడకుండా వెళ్లాలని ఆదేశించగా కాపరి ముందు సరేనని కొంత దూరం వెళ్ళిన తరువాత వెనుతిరిగి చూడడంతో స్వామి శిలగా మారినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామప్రజలు స్వామి వారికి ఆలయం నిర్మించి పూజా కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించారు. 1959లో ఈ దేవస్థానం దేవాదాయ శాఖ ఆధీనంలోకి వచ్చింది. అప్పటి నుంచి పెంచలకోన దినదినాభివృద్ధి చెందసాగింది.

ఆలయ విశేషాలుచుట్టూ జలపాతాలు, దట్టమైన అడవి ప్రకృతి దృశ్యాలతో, ఎత్తైన కొండకోనల్లో, ప్రశాంత వాతావరణంలో కొలువైన క్షేత్రం పెంచలకోన. మామూలు రోజుల్లో అయితే చీమ చిటుక్కుమన్నా వినిపిస్తుందేమో అన్న ప్రశాంతంగా ఉంటుంది. అదే వేసవి కాలం అయితే భక్తులతో కిక్కిరిసిపోతుంది. సుమారు 800 సంవత్సరాల చరిత్ర కలిగినదిగా భావిస్తున్న పెంచలకోన క్షేత్రంలో గర్భాలయంలో స్వామి ఏకశిలా విగ్రహంలో చెంచులక్ష్మి సమేతంగా వెలసి ఉంటాడు. ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయఆలయ ప్రాంగణంలో ఉన్న ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయానికి దగ్గరలో సంతానలక్ష్మి వటవృక్షం ఉంది. సంతానం లేని వారు ఈ చెట్టుకు చీర కొంగుతో ఊయల కడితే తప్పకుండా సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం.పవిత్ర తీర్థాలుపెంచలకోన క్షేత్రంలో సప్త తీర్థాలు కొలువుదీరి ఉన్నాయి. కొండమీద నుంచి దిగువన ఉన్న కోనకు చేరుకునే వరకు ఏడు నీటి గుండాలు ప్రవహిస్తుంటాయి. ఈ గుండాల్లో స్నానమాచరిస్తే అన్ని దోషాలు పోయి పరిపూర్ణమైన ఆరోగ్యం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. పెంచలకోన జలపాతంపెంచలకోన పరిసరాల్లో పెంచలకోన జలపాతం కలదు. ఈ క్షేత్రానికి వచ్చిన భక్తులు ఈ జలపాతాన్ని కూడా సందర్శిస్తుంటారు. ఈ ప్రాంతం ప్రతి శని, ఆది వారాల్లో సందడిగా ఉంటుంది. ఈ జలపాతం హోరు చాలా దూరం వరకు వినిపిస్తూ ఉండడం విశేషం.విజయేశ్వరీ దేవి ఆశ్రమంపెంచలకోనలో మాత విజయేశ్వరీ దేవి స్థాపించిన "విజయేశ్వరీ దేవి ఆశ్రమం" ఉంది. మాత విజయేశ్వరీ దేవి ఆమె ఇక్కడ 40 సంవత్సరాల నుంచి తపస్సు ఆచరిస్తూ స్వామి సన్నిధిలో ఉంది.బ్రహ్మోత్సవాలుపెంచలకోన క్షేత్రంలో ప్రతి సంవత్సరం వేసవి కాలంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారుఎలా చేరుకోవాలి?పెంచలకోనకు చేరుకునేందుకు ఆంధ్రప్రదేశ్?లోని అనేక ప్రాంతాల నుంచి బస్సులు ఉన్నాయి. జిల్లా కేంద్రమైన నెల్లూరు నుంచి ప్రతి గంటకు ఒక బస్సు ఉంది. అలాగే ఇతర జిల్లా ప్రధాన కేంద్రాల నుంచి మెరుగైన రవాణా సదుపాయాలున్నాయి. శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామిని ఒక్కసారి దర్శించి పూజిస్తే కుటుంబ కలహాలు, కోర్టు వ్యవహారాలు, ఏలినాటి శని దోషాలు వంటివి తొలగిపోతాయని విశ్వాసం. ఓం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామినే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# తిరుమల శంఖనిధి, పద్మనిధి- ఒక్కసారి దర్శిస్తే ధనధాన్యాలు, ఆస్తిపాస్తులు వృద్ధిచెందడం ఖాయం!



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు వెలసిన తిరుమల భూలోక వైకుంఠంగా ఖ్యాతి చెందింది. ఏడాది మొత్తం నిత్యకల్యాణం, పచ్చతోరణంగా భాసిల్లే తిరుమల ఆలయంలోని ఆనంద నిలయంలో వెలసిన శ్రీనివాసుడు అత్యంత సంపన్నుడు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన దేవాలయంగా తిరుమల ప్రసిద్ధి చెందింది. తిరుమల వెంకన్నకు ప్రతిరోజూ కోట్లాది రూపాయల ఆదాయం లభిస్తుంది.ఇక ప్రాచీన కాలం నుంచి రాజులు, సంస్థానాధీశులు, భక్తులు సమర్పించిన అమూల్యమైన ఆభరణాలు, వెలకట్టలేని రత్నమాణిక్యాలతో పాటు అపారమైన భూ, గో సంపదకు అధిపతి వేంకటేశ్వరస్వామి. మరి ఆ శ్రీనివాసుని సంపదను నిత్యం రక్షించే వారు కూడా స్వామివారి చెంతనే ఉంటారు. వారు ఎవరు? వారి పేర్లేమిటి? తదితర వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

శంఖనిధి, పద్మనిధితరతరాలుగా, యుగయుగాలుగా శ్రీనివాసుని సంపదను కాపాడే దేవతలు శంఖనిధి, పద్మనిధి. మరి తిరుమలలో శంఖనిధి, పద్మనిధి విగ్రహాలు ఎక్కడున్నాయో తెలుసా! తిరుమలలో శంఖనిధి, పద్మనిధి విగ్రహాలు ఎక్కడున్నాయో తెలుసుకునే ముందు అసలు శంఖనిధి, పద్మనిధి ఎవరో తెలుసుకుందాం.

ఎవరీ శంఖనిధి, పద్మనిధులుశంఖనిధి, పద్మనిధి కుబేరుని అష్టనిధుల్లోని ప్రధానమైన నిధి దేవతలు. వీరు ధనానికి, ఐశ్వర్యానికి అధిపతులు. తిరుమల శ్రీవారి ఆలయంలో, స్వామివారి సంపదను, అపారమైన నిధులను సంరక్షిస్తూ, ప్రధాన ద్వారం వద్ద కావలి కాస్తూ ఉంటారని నమ్ముతారు.శ్రీహరి సంపద రక్షకులుశంఖనిధి, పద్మనిధులు శ్రీ వేంకటేశ్వరస్వామివారి సంపదలను, నవనిధులను రక్షించే దేవతలు. ఇందులో ఎడమవైపు అంటే దక్షిణ దిక్కున ఉన్న రక్షక దేవత పేరు శంఖనిధి. అలాగే కుడిపక్కన అంటే ఉత్తర దిక్కున ఉన్న రక్షక దేవత పేరు పద్మనిధి. శంఖనిధి రెండు చేతుల్లో రెండు శంఖాలు ధరించి ఉంటారు. పద్మనిధి రెండు చేతుల్లో రెండు పద్మాలు ఉంటాయి. శ్రీవారి ఆలయంలో వీరి స్థానం ఎక్కడ?తిరుమల శ్రీవారి ఆలయ మహాద్వారానికి ఇరుపక్కల ద్వారపాలకుల వలె సుమారు రెండడుగుల ఎత్తు పంచలోహ విగ్రహాలు ఉండడాన్ని గమనించవచ్చు. ఆలయంలోకి ప్రవేశించే ముందు మనం మన కాళ్లను ప్రక్షాళన చేసుకునే దగ్గర శ్రీవారి ఆలయం గడపకు ఇరుపక్కలా వీరు కనిపిస్తారు. మనం సాధారణంగా శ్రీవారి దివ్య దర్శనం ఎప్పుడవుతుందా అనే ఆతృతలో ఉంటాం. దానికి తోడు మరికొన్ని క్షణాల్లో స్వామివారిని దర్శించబోతున్నాం అనే ఆనందంలో కూడా వీరిని గమనించకపోవచ్చు. శ్రీవారి ఆలయంలో అపార నిధులకు ఈ దేవతలే కారణమని విశ్వాసం. అచ్యుతరాయలు ప్రతిష్ఠించిన విగ్రహాలుఈ నిధి దేవతల పాదాలవద్ద ఆరంగుళాల పరిమాణం గల రాజ విగ్రహం నమస్కార భంగిమలో నిల్చొని ఉండడం గమనించవచ్చు. ఈ విగ్రహం విజయనగర రాజైన అచ్యుతదేవరాయలది. బహుశా అచ్యుతరాయలే ఈ నిధిదేవతలను తిరుమల ఆలయంలో ప్రతిష్ఠించి ఉండవచ్చు. ఆగమ శాస్త్రం ప్రకారం సాధారణంగా ఈ నిధి దేవతలను ఆలయానికి మూడో ప్రాకార ప్రవేశ ద్వారంవద్ద ఏర్పాటు చెయ్యడం సంప్రదాయం. దీన్ని బట్టి తిరుమల ఆలయం మూడుప్రాకారాలు కలిగిన ఆలయమని తెలుస్తోంది.

ఐశ్వర్య కారణంశ్రీవారి దర్శనం కోసం తిరుమల వచ్చే భక్తులు ముందుగా వీరిని దర్శించుకోవడం ఆలయ సంప్రదాయం. శ్రీవారిని దర్శించుకోవడానికి ముందుగా ఈ నిధి దేవతలను దర్శించుకోవడం ద్వారా ఐశ్వర్యం లభిస్తుందని, ఆయురారోగ్యాలు, సంపదలు కలుగుతాయని విశ్వాసం. అంతేకాదు శంఖనిధి, పద్మనిధులను పూజించడం వల్ల ధన ధాన్యాలు, ఆస్తిపాస్తులు వృద్ధి చెందుతాయని శాస్త్ర వచనం.ఇంతకు ముందు శ్రీవారి దర్శనానికి వెళ్లినప్పుడు శంఖనిధి, పద్మనిధులను గమనించి ఉండకపోతే ఈసారి శ్రీవారి దర్శనంకు తిరుమల వెళ్లినప్పుడు శంఖనిధి, పద్మనిధులను గమనించి ఒక్క నిమిషం నమస్కరించి అనంతరం ఆలయంలో ప్రవేశించి శ్రీనివాసుని దర్శించడం మరవద్దు.

ఓం నమో వేంకటేశాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# టీ20 వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ బోణీ నెదర్లాండ్స్‌పై ఘనవిజయం



కొలంబోలో జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 తొలి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై పాకిస్తాన్ అద్భుత విజయం సాధించింది. ఆఖరి ఓవర్ వరకు అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో పాక్ 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఒకానొక దశలో నెదర్లాండ్స్ విజయం ఖాయమని భావించినా, పాక్ ఆల్ రౌండర్ ఫహీమ్ అష్రఫ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో సీన్ మొత్తం రివర్స్ చేశాడు. 19వ ఓవర్‌లో ఏకంగా 24 పరుగులు పిండుకుని పాకిస్తాన్‌ను గెలుపు ముంగిట నిలబెట్టాడు.తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు 19.5 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ మైఖేల్ లెవిట్ (24), కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (37) రాణించడంతో నెదర్లాండ్స్ ఒక దశలో పటిష్టంగా కనిపించింది. అయితే పాక్ బౌలర్ సల్మాన్ మీర్జా (3/24) అద్భుతమైన స్పెల్‌తో నెదర్లాండ్స్ ఇన్నింగ్స్‌ను దెబ్బతీశాడు. అబ్రార్ అహ్మద్, సామ్ అయూబ్, మొహమ్మద్ నవాజ్ తలో రెండు వికెట్లు తీసి నెదర్లాండ్స్ భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నారు. చివరి 20 పరుగుల వ్యవధిలోనే డచ్ టీమ్ 6 వికెట్లు కోల్పోవడం గమనార్హం.148 పరుగుల లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ మొదట్లో తడబడింది. బాబర్ ఆజం (15), సామ్ అయూబ్ (24) త్వరగానే పెవిలియన్ చేరారు. సాహిబ్జాదా ఫర్హాన్ (47) పోరాడినా, మధ్యలో వరుసగా వికెట్లు పడటంతో పాక్ 114 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. చివరి 12 బంతుల్లో 29 పరుగులు చేయాల్సిన స్థితిలో ఫహీమ్ అష్రఫ్ (11 బంతుల్లో 29) చెలరేగిపోయాడు. లోగాన్ వాన్ బీక్ వేసిన 19వ ఓవర్‌లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్‌తో ఏకంగా 24 పరుగులు బాది మ్యాచ్‌ను పాక్ వైపు తిప్పేశాడు. ఆఖరి ఓవర్‌లో పాక్ 19.3 ఓవర్లకే లక్ష్యాన్ని విజయం సాధించింది.

# ప్రపంచ కప్ విజేత యువ భారత్‌కు బీసీసీఐ భారీ నజరానా




అండర్-19 ప్రపంచకప్-2026 విశ్వవిజేతగా యువ భారత్ నిలిచిన సంగతి తెలిసిందే. ఈ ఐసీసీ టైటిల్ ను సొంతం చేసుకున్న టీమిండియాకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. ప్రపంచ కప్ గెలిచిన యువ భారత క్రికెట్ బృందానికి రూ.7.50 కోట్లు బహుమతి ఇస్తున్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. నిన్న(శుక్రవారం) హరారే వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ( 100 పరుగుల తేడాతో విజయం సాధించింది. యువ హిట్టర్ వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్లో 175 పరుగులతో భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలకపాత్ర పోషించాడు.శనివారం ఓ వార్త సంస్థతో బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. అండర్-19 వరల్డ్ కప్‌లో యువ భారత్ విజయం సాధించడంపై యావత్ దేశం, బీసీసీఐ గర్వంగా ఉందన్నారు. ఫైనల్‌లో భారత జట్టు ఇంగ్లాండ్ జట్టును ఓడించారని, ఒక్క మ్యాచ్‌లో కూడా ఓడిపోకుండా ప్రపంచ కప్‌ను సొంతం చేసుకున్న వారి ప్రదర్శన అద్భుతమని ఆయన కొనియాడారు. బీసీసీఐ భారత జట్టుకు రూ.7.50 కోట్లు నగదు బహుమతి ప్రకటిస్తోందని దేవ్‌జిత్ సైకియా అన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ సైతం విజేతలకు అభినందించిన తెలిపారు. 'భారత క్రికెట్ ప్రకాశిస్తోంది. మన అండర్-19 జట్టు వరల్డ్‌కప్ గెలవడం గర్వకారణం. మన జట్టు అద్భుతంగా ఆడింది. చక్కటి నైపుణ్యాలను ప్రదర్శించింది. ఈ విజయం, వారి పోరాట పటిమ ఎంతోమందిలో స్ఫూర్తిని నింపింది. మన క్రికెటర్లకు నా అభినందనలు' అని ప్రధాని యువ భారత జట్టును

# రాసిపెట్టుకోండి.. మనకు కప్పు తెచ్చేది ఆ ఇద్దరు మొనగాళ్లే



ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి 7 నుంచి మొదలుకానుంది. ఇందులో భాగంగా తొలి మ్యాచ్‌లో అమెరికాతో భారత్ తలపడేందుకు సన్నద్ధమైంది. ఈ మెగా టోర్నీ కోసం భారత జట్టుతో సహా అన్ని దేశాలు తమ సన్నాహాలలో బిజీగా మారిపోయాయి. ఇప్పటికే రెండుసార్లు ట్రోఫీని ముద్దాడిన భారత జట్టు మూడోసారి ట్రోఫీని దక్కించుకునేందుకు ఫుల్‌గా ప్రిపేర్ అయింది. గత ప్రపంచకప్ లో ఆడిన రోహిత్, కోహ్లీలు ఈ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సునీల్ గవాస్కర్ ఈ ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానంలో ఓఇద్దరు ఆటగాళ్లను చేర్చారు. గవాస్కర్ ప్రకటించిన లిస్ట్ లో ఎవరున్నారో ఓసారి చూద్దాం..సునీల్ గవాస్కర్ ఏమన్నారంటే..2024 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ తర్వాత, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ ఇద్దరు దిగ్గజాలకు ప్రత్యామ్నాయంగా చాలామందిని అనుకున్నారు. కానీ తాజాగా ఈ ఇద్దరు ఆటగాళ్ళు టీమిండియాలో రోహిత్, కోహ్లీ స్థానంలో శాశ్వతంగా స్థిరపడ్డారు.ఈ క్రమంలో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. ఇలాంటి ఆటగాళ్లను భర్తీ చేయడం అంత సులభం కాదు. వీరికి ప్రత్యామ్యాయలను పరిశీలిస్తే, రోహిత్ శర్మ స్థానంలో అభిషేక్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానంలో ఇషాన్ కిషన్ సరిగ్గా సెట్ అవుతారు. రవీంద్ర జడేజా స్థానంలో అక్షర్ పటేల్ వచ్చాడు. ఈ ఆటగాళ్ళు భిన్నంగా ఉండవచ్చు, కానీ వారి ప్రదర్శన ఆధారంగా, ఈ దిగ్గజాలకు బెస్ట్ ప్రత్యామ్నాయాలుగా నిరూపితమయ్యారు. మన అభిమానులు ఖచ్చితంగా ఆ ముగ్గురు గొప్ప ఆటగాళ్లను మిస్ అవుతారు. కానీ వారిని ఈ ముగ్గురిలో చూస్తే మిస్ అవుతారని నేను అనుకోను' అంటూ చెప్పుకొచ్చాడు.రోహిత్, విరాట్ లేకపోయినా టీ20ల్లో టీమిండియా నంబర్ వన్ స్థానంలోనే.2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించడం గమనార్హం. రవీంద్ర జడేజా కూడా టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే, ఈ ముగ్గురు అనుభవజ్ఞులు లేకపోయినా, టీమిండియా ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానంలో ఉంది. 2026లో వరుసగా రెండో టైటిల్‌ను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఫిబ్రవరి 7న జరిగే తొలి మ్యాచ్‌లో టీమిండియా అమెరికాతో తలపడనుంది.

# గృహ కొనుగోలుదారులకు శుభవార్త ఆర్బీఐ పెద్ద నిర్ణయం.




ప్రతి ఒక్కరూ తమ సొంత ఇల్లు కావాలని కోరుకుంటారు. ప్రతి ఒక్కరూ తమ సొంత ఇల్లు కావాలని కలలు కంటారు. అయితే, ప్రస్తుతం ఇళ్ల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సొంత ఇల్లు కొనడం అంత తేలికైన పని కాదు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ బ్యాంకుల నుండి వాయిదాలు తీసుకొని ఇల్లు కొని కొన్ని సంవత్సరాలు వాయిదాలు చెల్లిస్తారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పెరుగుతున్న వడ్డీ రేట్ల కారణంగా చాలా మంది ఇల్లు కొనడానికి ముందు 100 సార్లు ఆలోచిస్తారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన వార్తలు చాలా మందికి గొప్ప ఉపశమనం కలిగించాయి. ఇటీవల ఆర్‌బిఐ రెపో రేటును 5.25 శాతం వద్ద ఉంచాలని చాలా పెద్ద నిర్ణయం తీసుకుంది. మీరు గృహ రుణం తీసుకోవాలని ఆలోచిస్తుంటే ఇది మీకు ఆనందమే. దీనితో పాటు, ఈఎంఐ చెల్లించడంలో కూడా ఉపశమనం ఉంది.రెపో రేటు పెరిగినప్పుడు బ్యాంకు రుణాలు ఖరీదైనవి అవుతాయి. ఇది సామాన్య పౌరుల జేబులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. కానీ ఈసారి ఆర్‌బిఐ ఈ నియమానికి ఎటువంటి మార్పులు చేయకపోవడంతో ఉపశమనం లభించింది. ఇది సామాన్య ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చింది. బిల్డర్లపై అదనపు వడ్డీ భారం పడదు. అందుకే వారు ఇళ్ల ధరలను అకస్మాత్తుగా పెంచరు.ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం ఖచ్చితంగా విశ్వాసాన్ని పెంచిందని నిపుణులు చెబుతున్నారు. ఇది మాత్రమే కాదు, ట్రెహాన్ ఐరిస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమన్ ట్రెహాన్ దీనిపై మాట్లాడుతూ, ఇది చాలా ఆచరణాత్మక సమస్య అని అన్నారు. వడ్డీ రేట్లలో స్థిరత్వంతో, కొనుగోలుదారులు తమ జువీ× లను మెరుగ్గా ప్లాన్ చేసుకోవచ్చు.వందేభారత్ ఎక్కేలోపు డోర్లు క్లోజ్ అయ్యాయా? అప్పుడేం చేయాలంటే..అలాగే దీనిపై ట్రెహాన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శరాన్ష్ ట్రెహాన్ మాట్లాడుతూ, ఆర్‌బిఐ తీసుకున్న ఈ నిర్ణయం మార్కెట్‌లో స్థిరత్వాన్ని తీసుకురాగలదని అన్నారు. వడ్డీ రేట్లు స్థిరంగా ఉన్నప్పుడు గృహ రుణాల ఈఎంఐని సరిగ్గా, ఖచ్చితంగా అంచనా వేయడం సులభం అవుతుంది. ఈ నిర్ణయం పెట్టుబడులను స్థిరీకరించడంలో కూడా సహాయపడుతుందన్నారు.ప్రాథమికంగా గృహ కొనుగోలు మాత్రమే కాదు, రియల్ ఎస్టేట్ రంగం కూడా ఈ నిర్ణయాన్ని ప్రత్యక్ష బూస్టర్ డోస్‌గా చూస్తోంది. బ్రహ్మ గ్రూప్‌కు చెందిన ఆశిష్ శర్మ మాట్లాడుతూ.. "ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని ప్రోత్సహించడం మధ్య ఆర్‌బిఐ ఖచ్చితంగా మంచి సమతుల్యతను సాధించిందని అన్నారు. రెపో రేటును 5.25 శాతం వద్ద ఉంచడం వల్ల మార్కెట్‌కు స్పష్టమైన చిత్రం లభిస్తుందన్నారు.గంగా రియాల్టీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ్ కె. మిశ్రా ఈ నిర్ణయం గృహ మార్కెట్‌కు భరోసానిస్తుందని అన్నారు. ఈ స్థిరత్వం కొనుగోలుదారులలో భయాలను తగ్గిస్తుందని, వారు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకునేలా చేస్తుందని ఆయన అన్నారు. మధ్యతరగతి, ప్రీమియం గృహ రంగాలకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు.

# ఫాస్ట్‌గా అమ్ముడవుతున్న ఫాస్టాగ్ యాన్యువల్ పాస్! ఆరంభించిన 6 నెలల్లోనే




ఫాస్టాగ్ యాన్యువల్ పాస్ ప్రారంభించిన ఆరు నెలల్లోనే 5 మిలియన్ల వినియోగదారులను అధిగమించింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం చండీగఢ్, ఢిల్లీ పాస్ వినియోగంలో ముందంజలో ఉన్నాయి. 2025 ఆగస్టు 15న ప్రారంభించినప్పటి నుండి యాన్యువల్ పాస్ ఇప్పటికే సుమారు 265.5 మిలియన్ల టోల్ లావాదేవీలను ప్రాసెస్ చేసింది. జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో ప్రైవేట్ వాహన డ్రైవర్లు దీనిని వేగంగా స్వీకరించడాన్ని ఇది స్పష్టంగా చూపిస్తుంది. స్థిర టోల్ ఛార్జీలు, టోల్ ప్లాజాలలో గడిపే సమయం తగ్గడం వల్ల ప్రజలు ఈ పాస్‌ను ఇష్టపడుతున్నారు.మంత్రిత్వ శాఖ ప్రకారం జాతీయ రహదారి నెట్‌వర్క్‌లోని అన్ని కార్ లావాదేవీలలో దాదాపు 28 శాతం ఇప్పుడు ఫీూూఝుస్త్ర యాన్యువల్ పాస్‌లను ఉపయోగిస్తున్నాయి. ఇది సాధారణ హైవే వినియోగదారులు దీర్ఘకాలిక ప్రీపెయిడ్ టోల్ ఎంపికకు ఎక్కువగా మారుతున్నారని సూచిస్తుంది. రాష్ట్రాల వారీగా డేటాలో దేశవ్యాప్తంగా మొత్తం వార్షిక పాస్ లావాదేవీలలో చండీగఢ్ 14 శాతం వాటాతో ముందంజలో ఉంది. దీని తర్వాత తమిళనాడు 12.3 శాతం, ఢిల్లీ 11.5 శాతంతో ఉన్నాయి, దీనితో ఢిల్లీ ప్రధాన ర్కెట్లలో ఒకటిగా నిలిచింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో టోల్ ప్లాజా స్థాయిలో కూడా వినియోగం ఎక్కువగా ఉంది. బిజ్వాసన్ టోల్ ప్లాజాలో మొత్తం కార్ల ట్రాఫిక్‌లో దాదాపు 57 శాతం యాన్యువల్ పాస్‌లను ఉపయోగిస్తున్నారు. సోనిపట్‌లోని ముండ్కా టోల్ ప్లాజా, జింజోలి టోల్ ప్లాజాలలో, దాదాపు 53 శాతం వాణిజ్యేతర వాహనాలు యాన్యువల్ పాస్‌లను ఉపయోగిస్తున్నాయి. 1,150 టోల్ ప్లాలలో చెల్లుబాటుఫీూూఝుస్త్ర యాన్యువల్ పాస్ దేశవ్యాప్తంగా జాతీయ రహదారులు, జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేలలో ఉన్న సుమారు 1,150 టోల్ ప్లాజాలలో చెల్లుతుంది. ఈ పాస్ చెల్లుబాటు అయ్యే ఫీూూఝుస్త్ర ఉన్న వాణిజ్యేతర వాహనాల కోసం. దీని వన్-టైమ్ ఖర్చు రూ.3,000, ఒక సంవత్సరం లేదా గరిష్టంగా 200 టోల్ క్రాసింగ్‌ల వరకు చెల్లుతుంది, ఏది ముందు అయితే అది. చెల్లింపు చేసిన రెండు గంటల్లోపు పాస్ యాక్టివేట్ అవుతుంది. వాహనం ప్రస్తుత ఫీూూఝుస్త్రకి లింక్ చేయబడుతుంది. హైవేయాత్ర మొబైల్ యాప్ లేదా చీనాూ× వెబ్‌సైట్ ద్వారా చెల్లింపు చేయవచ్చు.

# మళ్లీ తగ్గిన బంగారం, వెండి ధరలు నేడు తులం ధర ఎంత ఉందో తెలుసా



శనివారం ఉదయం 8గంటల లోపు దేశంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ చూద్దాం..

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,55,450 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,42,490 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,79,900ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,850 క్యారెట్ల ధర రూ.1,41,040 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,57,160, 22 క్యారెట్ల ధర రూ.1,44,060 గా ఉంది.వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,79,900గా ఉంది.విజయవాడలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,79,900గా ఉంది.విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,79,900గా ఉంది.అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు తగ్గడంతో బంగారం, వెండి ధరలు తగ్గాయి. రెండు దేశాలు అణు ఒప్పందంపై చర్చలు ప్రారంభించనున్నాయి. శుక్రవారం జరిగిన తొలి చర్చలు డాలర్ డిమాండ్‌ను పెంచాయి. సురక్షితమైన పెట్టుబడులుగా బంగారం, వెండికి డిమాండ్‌ను తగ్గించాయి. ఈరోజు మార్కెట్లో ధరలు ఒత్తిడిలో ఉన్నాయి. పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు ఉదయం 8 గంటలలోపు అందిన సమాచారం మేరకు మాత్రమే. ధరలు ప్రతి క్షణం మారవచ్చు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

మల్కాజ్గిరి
Volume : 1
Issue No : 1
ఆదివారం,
ఫిబ్రవరి 08, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


## మెహర్ రమేష్ ఇంట తీవ్ర విషాదం కన్నీరుమున్నీరవుతోన్న టాలీవుడ్ డైరెక్టర్?



టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేశ్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.అతని అత్తమ్మ పద్మావతి కన్నుమూశారు. ఈ విషయాన్ని మెహర్ రమేషే స్వయంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా తన అత్తమ్మని తల్చుకుంటూ బాగా ఎమోషనల్ అయ్యాడీ డైరెక్టర్. ఇన్నాళ్లు అమ్మని తనలో చూసుకున్నానని, ఒకే తేదీన అప్పుడు అమ్మ ఇప్పుడు అత్తమ్మ చనిపోయారంటూ తన అత్తమ్మ ఫొటోలు కూడా సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నాడు. 'ఇన్నాళ్లు మా అమ్మని తనలో చూసుకున్నాను . మా అత్తమ్మ "పద్మావతి " శివైక్యం పొందారు. మా అమ్మ వెంకట సుబ్బమ్మ గారు 2003 7వ ఫిబ్రవరి పరమపదించారు సరిగ్గా అదే తేదీ న అత్తమ్మ కి ఆఖరి వీడ్కోలు. మా కుటుంబానికి తీరని లోటు. ఓం శాంతి' అంటూ తన అత్తమ్మకు నివాళి అర్పించారు మెహర్ రమేష్. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ గా మారింది. దీనిని చూసిన పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు మెహర్ రమేష్ కు సంఘీభావం తెలుపుతున్నారు. అతని అత్తమ్మకు నివాళి అర్పిస్తున్నారు.కాగా కన్నడలో బ్లాక్ బస్టర్ సినిమాలను తెరకెక్కించాడు మెహర్ రమేష్. ఆంధ్రావాలా, ఒక్కడు సినిమాలని రీమేక్ చేసి సాలిడ్ హిట్స్ అందుకున్నాడు. ఆ తర్వాత ఎన్టీఆర్ కంత్రి సినిమాతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టాడు. ప్రభాస్ తో బిల్లా లాంటి స్టైలిష్ యాక్షన్ ఎంటర్ టైనర్ ను తెరకెక్కించి ప్రశంసలు అందుకున్నాడు. అయితే ఆ తర్వాత మెహర్ చేసిన సినిమాలన్నీ వరుసగా బోల్తా పడ్డాయి. శక్తి, షాడో, భోళా శంకర్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఫెయిలయ్యాయి. భోళా శంకర్ తర్వాత బయట కూడా పెద్దగా కనిపించడం లేదు మెహర్ రమేష్. అయితే మెగా ఫ్యామిలీకి దగ్గరి బంధువైన డైరెక్టర్ అప్పుడప్పుడు మెగా హీరోల సినిమా ఈవెంట్లు, ఫంక్షన్లలో కనిపిస్తుంటాడు.

## ఒక్క సినిమాతో యూత్‌లో క్రేజ్, స్టార్ డమ్



టాలీవుడ్ లో ఇప్పుడు ఈ యంగ్ హీరో ఒక సెన్సేషన్. అయితే ఈ క్రేజ్, ఈ స్టార్ డమ్ ఆయనకు ఒక్క రోజులో రాలేదు. ఒకప్పుడు చిన్న చిన్న పాత్రలు చేస్తూ, ఎన్నో అవమానాలను భరిస్తూ, తన సొంత కథలను తానే రాసుకుంటూ ఇండస్ట్రీలో నెట్టుకొచ్చారు. పదేళ్ల నిరీక్షణ తర్వాత ఆయన సృష్టించిన ఒక క్యారెక్టర్ ఇప్పుడు తెలుగు సినిమాలో ఒక ఐకాన్ గా మారిపోయింది. ఈరోజు(ఫిబ్రవరి 7న) పుట్టినరోజు జరుపుకుంటున్న స్టార్? బాయ్? సిద్ధు జొన్నలగడ్డ గురించి ప్రత్యేక కథనం..మెట్రోపాలిటన్ సిటీ హైదరాబాద్ కు చెందిన సిద్ధు జొన్నలగడ్డ ప్రయాణం ఎంతో మంది యువ నటులకు స్ఫూర్తినిస్తుంది. 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' వంటి సినిమాల్లో చిన్న పాత్రలతో కెరీర్ మొదలుపెట్టిన ఆయనకు సరైన గుర్తింపు రావడానికి చాలా ఏళ్లు పట్టింది. నటుడిగా రాణించాలనే పట్టుదలతో కేవలం నటనకే పరిమితం కాకుండా కథా చర్చల్లో పాల్గొనడం, డైలాగులు రాయడం వంటివి నేర్చుకున్నారు. 'గుంటూరు టాకీస్' సినిమాతో నటుడిగా మంచి మార్కులు కొట్టేసినా, కమర్షియల్ గా పెద్ద హిట్ దక్కలేదు. అయితే తన టైమ్ వస్తుందని నమ్మిన సిద్ధు.. పట్టుదలతో ప్రయత్నిస్తూనే ఉన్నారు.సరికొత్త ట్రెండ్.సిద్ధు జొన్నలగడ్డ కెరీర్‌ను మలుపు తిప్పిన సినిమా 'డీజే టిల్లు'. ఆ సినిమాలో టిల్లు క్యారెక్టర్ కోసం ఆయన పడ్డ శ్రమ అంతా ఇంతా కాదు. ఆ పాత్ర బాడీ లాంగ్వేజ్ నుంచి, వాడే కాస్ట్యూమ్స్ వరకు ప్రతి విషయంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ముఖ్యంగా ఆ సినిమాకు ఆయన అందించిన డైలాగులు యూత్ లో ఒక రేంజ్ లో వైరల్ అయ్యాయి. "అట్ల ఉంటది మనతోని" అనే డైలాగ్ తెలుగు రాష్ట్రాల్లో ఒక ఊతపదంగా మారిపోయింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించడమే కాకుండా సిద్ధును ఓవర్ నైట్ స్టార్ ని చేసింది.డబుల్ ధమాకా.మొదటి భాగం ఇచ్చిన జోష్ తో వచ్చిన సీక్వెల్ 'టిల్లు స్క్వేర్' ఏకంగా రూ. 100 కోట్ల క్లబ్ లో చేరి సిద్ధు రేంజ్ ను మరింత పెంచింది. ఈ సినిమాతో సిద్ధు జొన్నలగడ్డకు 'స్టార్ బాయ్' అనే బిరుదు దక్కింది. వరుస విజయాలతో దూసుకుపోతున్న ఈ హీరో.. ఇప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ యాక్టర్ గా మారిపోయారు. కేవలం యాక్టింగ్ మాత్రమే కాదు, స్క్రీన్ ప్లే లో కూడా ఆయన వేసే ఫింగర్ ప్రింట్స్ సినిమా సక్సెస్ లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. నేటి తరం అభిరుచికి తగ్గట్టుగా సినిమాలు ఎలా తీయాలో సిద్ధుకు బాగా తెలుసని ఇండస్ట్రీ వర్గాలు చెబుతుంటాయి.సిద్ధు జొన్నలగడ్డ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న కొత్త సినిమాల నుంచి వరుస అప్‌డేట్స్ రాబోతున్నాయి. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో వస్తున్న 'జాక్' సినిమా నుంచి ఒక స్పెషల్ గ్లింప్స్ లేదా పోస్టర్ విడుదలయ్యే అవకాశం ఉంది. అలాగే నందిని రెడ్డి దర్శకత్వంలో సిద్ధు ఒక క్రేజీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. వీటితో పాటు 'టిల్లు 3' గురించి కూడా ఏదైనా అనౌన్స్‌మెంట్ ఉంటుందేమోనని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.ప్రస్తుతం సిద్ధు చేతిలో మూడు నాలుగు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఒక సామాన్య యువకుడిగా మొదలై, తన టాలెంట్ తో టాలీవుడ్ స్టార్ బాయ్ గా ఎదిగిన సిద్ధు జొన్నలగడ్డకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుకుందాం. రాబోయే రోజుల్లో ఆయన మరెన్నో విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించాలని కోరుకుందాం.





## తారక్ గురించి బాలీవుడ్ నటి సంచలన కామెంట్లు

ఒకప్పుడు ఆయనతో కలిసి నటించిన బాలీవుడ్ సీనియర్ నటి.. సుమారు పదమూడేళ్ల తర్వాత ఆ రహస్యాన్ని బయటపెట్టింది. షూటింగ్ సమయంలో దర్శకుడు ఒక సీన్ చేయమని కోరితే, ఆయన మాత్రం ఖచ్చితంగా కుదరదు అని తెగేసి చెప్పారట. ఆయన తీసుకున్న ఆ ఒక్క నిర్ణయం చూసి సెట్స్‌లో ఉన్నవారంతా ఆశ్చర్యపోయారట. మహిళల పట్ల ఆయనకు ఉన్న గౌరవం చూసి ఆ బాలీవుడ్ బ్యూటీ ఇప్పుడు ప్రశంసల వర్షం కురిపిస్తోంది. ఇంతకీ ఆ నటి ఎవరు? ఎన్టీఆర్ సెట్స్‌లో అంత కఠినంగా నిరాకరించిన ఆ సన్నివేశం ఏంటి?ప్రముఖ బాలీవుడ్ నటి పూజా బేడీ తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితమే. గతంలో 'చిట్టెమ్మ మొగుడు' (1993), 'శక్తి' (2011) వంటి సినిమాల్లో ఆమె నటించింది. చాలా కాలం తర్వాత ఆమె మళ్ళీ తెలుగు తెరపై కనిపిస్తోంది. చంద్రహాస్ హీరోగా నటిస్తున్న 'బరాబర్ ప్రేమిస్తా' సినిమాలో ఆమె ఒక కీలక పాత్ర పోషించింది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో పూజా బేడీ మాట్లాడుతూ.. జూనియర్ ఎన్టీఆర్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది.ఆడవారితో ఫైట్ చేయలేనన్న తారక్..'శక్తి' సినిమా షూటింగ్ సమయం నాటి ఒక సంఘటనను పూజా బేడీ గుర్తు చేసుకుంది. "శక్తి సినిమాలో నేను సోనూసూద్‌కు భార్యగా నటించాను. అందులో నాది నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర. కథ ప్రకారం ఒక సీన్‌లో హీరో ఎన్టీఆర్ నాతో ఫైట్ చేయాల్సి ఉంటుంది. కానీ ఆ సీన్ చేయడానికి జూనియర్ ఎన్టీఆర్ ఏమాత్రం ఒప్పుకోలేదు. ఆడవారితో నేను ఫైట్ చేయలేనని ఆయన నిరాకరించారు. సినిమా కోసమైనా ఒక మహిళపై చేయి ఎత్తడం తనకు ఇష్టం లేదని ఆయన చెప్పడం నాపై గౌరవాన్ని మరింత పెంచింది" అని పూజా బేడీ వివరించింది. ఇప్పటి సినీ ప్రపంచంలో ఇలాంటి విలువలు పాటించే వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని ఆమె ప్రశంసించింది.సాధారణంగా సినిమాల్లో హీరోయిన్లతో లేదా నెగెటివ్ పాత్రలు చేసే మహిళలతో హీరోలు ఫైట్ చేయడం సహజమే. కానీ ఎన్టీఆర్ మాత్రం మొదటి నుంచీ మహిళలకు ఇచ్చే గౌరవం విషయంలో ఎక్కడా తగ్గరు. తన సినిమాల్లో మహిళా పాత్రలను కించపరిచేలా ఉండకూడదని ఆయన కోరుకుంటారు. పూజా బేడీ చెప్పిన ఈ మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు కూడా "తారక్ అంటే కేవలం నటుడు మాత్రమే కాదు.. ఒక గొప్ప సంస్కారం ఉన్న వ్యక్తి" అంటూ కామెంట్లు పెడుతున్నారు.జూనియర్ ఎన్టీఆర్ సినిమాల విషయానికి వస్తే.. ఆయన చివరగా 'వార్ 2'లో కనిపించిన సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఆ పాన్ ఇండియా మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. ప్రస్తుతం తారక్ తన పూర్తి దృష్టిని ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వస్తున్న 'డ్రాగన్' సినిమాపై పెట్టారు. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.దీంతో పాటు కొరటాల శివ దర్శకత్వంలో 'దేవర 2' కూడా లైన్లో ఉంది. ఈ సినిమాలతో తారక్ మళ్ళీ బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటాలని చూస్తున్నారు. పూజా బేడీ వెల్లడించిన ఈ విషయం తారక్ అభిమానులకు ఒక గొప్ప కానుక అని చెప్పాలి. స్టార్ హోదాలో ఉండి కూడా విలువలకు ప్రాధాన్యత ఇచ్చే తారక్ వంటి




## ఒకప్పుడు యాంకర్ ఇప్పుడు హీరోయిన్ ఈ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా

తెలుగుతోపాటు తమిళం భాషలలో వరుస సినిమాలతో అలరిస్తుంది ఈ అందాల భామ. ఒకప్పుడు న్యూస్ రీడర్.. అలాగే సీరియల్స్ ఆర్టిస్టుగా రాణించింది. కెరీర్ తొలినాళ్లల్లోనే బుల్లితెరపై పాపులర్ అయిన ఈ అమ్మడు.. ఇప్పుడు సహజ నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. అందం, అద్భుతమైన నటనతో సినీరంగంలో తనదైన ముద్ర వేసిన ఈ ముద్దుగుమ్మ తెలుగుతోపాటు తమిళం భాషలలో వరుస సినిమాలతో అలరిస్తుంది ఈ అందాల భామ. ఒకప్పుడు న్యూస్ రీడర్.. అలాగే సీరియల్స్ ఆర్టిస్టుగా రాణించింది. కెరీర్ తొలినాళ్లల్లోనే బుల్లితెరపై పాపులర్ అయిన ఈ అమ్మడు.. ఇప్పుడు సహజ నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. తెలుగుతోపాటు తమిళం భాషలలో వరుస సినిమాలతో అలరిస్తుంది ఈ అందాల భామ. ఒకప్పుడు న్యూస్ రీడర్.. అలాగే సీరియల్స్ ఆర్టిస్టుగా రాణించింది. కెరీర్ తొలినాళ్లల్లోనే బుల్లితెరపై పాపులర్ అయిన ఈ అమ్మడు.. ఇప్పుడు సహజ నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది.అందం, అద్భుతమైన నటనతో సినీరంగంలో తనదైన ముద్ర వేసిన ఈ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.. ? అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోలతో అవకాశాలు అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు..అందం, అద్భుతమైన నటనతో సినీరంగంలో తనదైన ముద్ర వేసిన ఈ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.. ? అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోలతో అవకాశాలు అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు..హీరోయిన్ ప్రియా భవానీ శంకర్. తమిళంలో ఒకప్పుడు ఆమె న్యూస్ రీడర్. అలాగే కళ్యాణం ముధల్ కాదల్ వరై సీరియల్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 2017లో మియాదమన్ అనే సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రంతోనే నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది.హీరోయిన్ ప్రియా భవానీ శంకర్. తమిళంలో ఒకప్పుడు ఆమె న్యూస్ రీడర్. అలాగే కళ్యాణం ముధల్ కాదల్ వరై సీరియల్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 2017లో మియాదమన్ అనే సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రంతోనే నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఆ తర్వాత యంగ్ హీరో సంతోష్ శోభన్ నటించిన కళ్యాణం కమనీయం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమా తర్వాత తెలుగులో గోపిచంద్ సరసన భీమా చిత్రంలో నటించింది. ఇవే కాకుండా కమల్ హాసన్ నటించిన ఇండియన్ 2 చిత్రంలోనూ కీలకపాత్ర పోషించింది. వెంకటేశ్ నటించిన సైంధవ్ సినిమాతోనూ అలరించింది. సినిమాలే కాకుండా అటు వెబ్ సిరీస్ ద్వారా డిజిటల్ రంగంలోనూ రాణించింది.ఆ తర్వాత యంగ్ హీరో సంతోష్ శోభన్ నటించిన కళ్యాణం కమనీయం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమా తర్వాత తెలుగులో గోపిచంద్ సరసన భీమా చిత్రంలో నటించింది. ఇవే కాకుండా కమల్ హాసన్ నటించిన ఇండియన్ 2 చిత్రంలోనూ కీలకపాత్ర పోషించింది. వెంకటేశ్ నటించిన సైంధవ్ సినిమాతోనూ అలరించింది. సినిమాలే కాకుండా అటు వెబ్ సిరీస్ ద్వారా డిజిటల్ రంగంలోనూ రాణించింది.అక్కినేని నాగచైతన్య నటించిన దూత వెబ్ సిరీస్ ద్వారా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రియా భవానీ శంకర్ ప్రస్తుతం సరైన బ్రైక్ కోసం వెయిట్ చేస్తుంది. అలాగే ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్న ఈ ముద్దుగుమ్మ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది.అక్కినేని నాగచైతన్య నటించిన దూత వెబ్ సిరీస్ ద్వారా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రియా భవానీ శంకర్ ప్రస్తుతం సరైన బ్రైక్ కోసం వెయిట్ చేస్తుంది. అలాగే ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్న ఈ ముద్దుగుమ్మ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది.

## బరాబర్ ప్రేమిస్తా' సినిమా రివ్యూ

రుద్రారం అనే గ్రామంలో కర్మానీ, ధర్మానీ అనే రెండు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత వైరం ఉంటుంది. కులపరమైన ఆధిపత్యం కోసం ఈ రెండు వర్గాలు ఎప్పుడూ గొడవ పడుతూనే ఉంటాయి. ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల్లో కర్మానీ వర్గానికి చెందిన చందు (చంద్రహాస్), ధర్మానీ వర్గానికి చెందిన బుజ్జమ్మ (మేఘన ముఖర్జీ) ప్రేమలో పడతారు. మొదట ఇద్దరి మధ్య చిన్నపాటి గొడవలు జరిగినా.. అవి ప్రేమగా మారతాయి. అయితే తమ ప్రేమకు గ్రామంలోని కుల పిచ్చి, పెద్దల గొడవలు అడ్డంకిగా మారుతాయని భావించిన చందు, బుజ్జమ్మ కేరళ పారిపోతారు. అక్కడ పెళ్లి చేసుకోవాలనుకుంటారు. కానీ సరిగ్గా చందు తాళి కట్టే సమయానికి బుజ్జమ్మ పెళ్లికి నిరాకరిస్తుంది. అసలు బుజ్జమ్మ మనసు ఎందుకు మారింది? వారిద్దరి తండ్రుల మధ్య ఉన్న అసలు గొడవ ఏంటి? చివరికి వీరిద్దరూ ఒక్కటయ్యారా? ఈ కులాల గోడలను వీరి ప్రేమ బద్దలు కొట్టిందా? అనేదే మిగిలిన కథ.కథనం:తెలుగు తెరపై ఇప్పటికే కుల గొడవలు, ఫ్యాక్షన్ రాజకీయాల నేపథ్యంలో ఎన్నో ప్రేమకథలు వచ్చాయి. 'బరాబర్ ప్రేమిస్తా' కూడా దాదాపు అదే కోవలోకి వస్తుంది. కథ పరంగా చూస్తే ఇందులో పెద్దగా కొత్తదనం కనిపించదు. పాత కథనే దర్శకుడు సంపత్ రుద్ర తనదైన శైలిలో చెప్పే ప్రయత్నం చేశారు. హీరో హీరోయిన్ల క్యారెక్టరైజేషన్, వారి మధ్య వచ్చే సన్నివేశాలు బాగున్నాయి. ఇంటర్వెల్ బ్యాంగ్‌లో వచ్చే ట్విస్ట్ సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచుతుంది. అయితే సెకండాఫ్ మొదలయ్యాక కథ కాస్త రొటీన్‌గా, నెమ్మదిగా సాగుతున్న ఫీలింగ్ కలుగుతుంది. కానీ ప్రీ-క్లైమాక్స్ నుండి సినిమా ఊపందుకుంటుంది. ముఖ్యంగా చివరి 20 నిమిషాలు సినిమా బాగానే ఉంది. పాత కథే అయినా, మీసాల లక్ష్మణ్ పాత్ర ద్వారా ఇచ్చిన



ట్విస్ట్, ఎమోషనల్ సీన్స్ సినిమాను నిలబెట్టాయి. క్లైమాక్స్ డీల్ చేసిన విధానం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది.నటీనటులు:చందు పాత్రలో చంద్రహాస్ తనదైన యాటిట్యూడ్‌తో పర్లేదు. ముఖ్యంగా డ్యాన్సులు, ఫైట్స్ విషయంలో మంచి ఎనర్జీ చూపించాడు. ఎమోషనల్ సీన్స్‌లోనూ పర్వాలేదనిపించాడు. హీరోయిన్ మేఘన ముఖర్జీ అందంతో పాటు అభినయంతోనూ మెప్పించింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ బాగా వర్కవుట్ అయ్యింది. ఇక ఈ సినిమాలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది మీసాల లక్ష్మణ్ గురించి. క్లైమాక్స్‌లో అతని పాత్ర సినిమా గమనాన్నే మార్చేస్తుంది. మధునందన్, మురళీధర్ గౌడ్ తదితరులు తమ పాత్రల పరిధి మేరకు నటించారు.టెక్నికల్ టీం:టెక్నికల్‌గా సినిమా ఓకే. ఆర్‌ఆర్ ధృవన్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం కథకు తగినట్లుగా ఉన్నాయి. వైఆర్ శేఖర్ సినిమాటోగ్రఫి పల్లెటూరి అందాలను, యాక్షన్ మూమెంట్స్‌ని చక్కగా చూపించింది. ఎడిటింగ్ పర్లేదు. నిర్మాణ విలువలు

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567